జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా) సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధిద్దాం

శివ భాగ్య రావు బహుజన IRS-VRS నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 189 విశాఖపట్నం | శుక్రవారం 10 మార్చి 2023 | 8 పేజీలు | వెల : 5.00

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు బి-ఫారాలు అందించిన జగన్



అమరావతి : ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో గురువారం వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సీఎం జగన్ బి-ఫారాలు అందజేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఏడుగురు ఎమ్మెల్సీ అభ్యర్థులు సీఎం జగన్‌ను కలిశారు. పోతుల సునీత, పెన్మత్స సూర్యనారాయణ రాజు, కోలా గురువులు, జయమంగళ వెంకటరమణ, చంద్రగిరి ఏసురత్నం, బొమ్మి ఇజ్రాయెల్, మర్రి రాజశేఖర్ లు సీఎం జగన్ నుంచి బి-ఫారాలు స్వీకరించారు. ఈ సందర్భంగా, తమకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించినందుకు కఅతజ్ఞతలు తెలియజేశారు. ఈ నెల 29తో ఎపిలో ఏడు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఈ నెల 13 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉంది. 14వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుంది. 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. ఈ నెల 23న అసెంబ్లీ భవనంలో పోలింగ్, అదే రోజున సాయంత్రం ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులపై జగన్ సమీక్ష

తాడేపల్లి: విజయవాడలో ఏర్పాటు చేస్తున్న బీఆర్ అంబేద్కర్ విగ్రహ పనులపై సిఎం జనగ్ గురువారం సమీక్ష నిర్వహించారు. విజయవాడలో నిర్మాణంలో ఉన్న 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, కొట్టు సత్యనారాయణ, మేరుగ నాగార్జున, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రూ.3లక్షల కోట్లతో...

# రాష్ట్ర బడ్జెట్ కు పదును..



అమరావతి : రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు సమీపస్తున్న నేపథ్యంలో వార్షిక బడ్జెట్‌కు తుది మెరుగులు దిద్దేందుకు ఆర్థిక శాఖాధికారుల కసరత్తు చేస్తున్నారు. 2023-24 ఆర్థిక సంవత్స రానికి సంబంధించిన బడ్జెట్‌కు ఇప్పటికే మెరుగులు దిద్దగా, దానికి తుది రూపునిచ్చేం దుకు ముఖ్యమంత్రి వద్దకు బడ్జెట్ ఫైలు పంపించేందుకు కూడా ఆర్థికశాఖ అధికారులు చర్యలు తీసుకుంటు-న్నారు. స్వల్పంగా మార్పులు, చేర్పులకు కూడా ముఖ్యమంత్రి సూచనలు చేసే అవకాశా లున్నాయని అధికారులు అంటు-న్నారు. మొత్తమ్మీద ఈసారి బడ్జెట్ రూ. 3 లక్షల కోట్లకు చేరువలో వుండే అవకాశాలు కనిపిస్తున్నాయి. సంబంధించిన బడ్జెట్ ను ప్రాథమికంగా సిద్ధంచేసి ముఖ్యమంత్రి పేషీకి అందించినట్లు- తెలిసింది. అక్కడ దీనిని అధ్యయనం చేసి తుది బడ్జెట్ అంకెల కోసం ముఖ్యమంత్రికి సమర్పిస్తారని సమాచా రం. రెవెన్యూ వ్యయమే కీలకంగా ఉంటు-న్న ఈ బడ్జెట్‌లో గతం కన్నా ఎక్కువగానే సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేస్తున్నట్లు- తెలిసింది. గతేడాది మొత్తం రూ. 2.56 లక్షల కోట్ల బడ్జెట్‌లో ఒక్క రెవెన్యూ వ్యయానికే రూ. 2.08 లక్షల కోట్ల వరకు కేటాయింపులు చేశారు. అదే వచ్చే బడ్జెట్‌లో రూ. 2.38 లక్షల కోట్ల వరకు కేటాయింపులు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. ఈ కేటాయింపులపైనే ముఖ్యమంత్రి మరోసారి అధికారులతో చర్చించి తుది అంకెలను ఖరారు చేసే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారుల సంఖ్యపై కోతలు పడుతున్నట్లు- వస్తున్న విమర్శలపైనా ఆర్థికశాఖ, ముఖ్యమంత్రి కార్యాలయాలు దృష్టి సారిస్తున్నట్లు- తెలిసింది. ఎన్నికల బడ్జెట్ కావడంతో ప్రజల నుంచి విమర్శలు పెరగకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆర్థికశాఖ అధికారులకు సూచనలు వెళ్లినట్లు- తెలిసింది. లబ్ధిదారుల సంఖ్య, వారికి కేటాయించే నిధుల్లో భారీగా అంతరం లేకుండా బడ్జెట్‌కు తుది మెరుగులు దిద్దాలని కూడా సూచనలు వెళ్లినట్లు- తెలిసింది. మొత్తం ప్రక్రియను 15వ తేదీలోగా పూర్తి చేయాలని నిర్ణయించడం గమనార్హం.

## భారత్-ఆసీస్ టెస్టు మ్యాచ్.. మోడీ, ఆల్బనీస్ సందడి



అహ్మదాబాద్ : బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో చివరిదైన నాలుగో టెస్టు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో ప్రారంభమైంది. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా బ్యాటింగ్ ఎంచుకుంది. అనుకున్నట్టే మ్యాచ్‌ను వీక్షించేందుకు భారత్, ఆస్ట్రేలియా ప్రధానులు నరేంద్రమోడీ, ఆంటోనీ అల్బానెస్ స్టేడియానికి వచ్చారు. ఈ సందర్భంగా స్టేడియం విశేషాలను కామెంటేటర్ రవిశాస్త్రి ప్రధానులిద్దరికీ వివరించి చెప్పారు. ఇరు దేశాల మధ్య 75 ఏళ్ల స్నేహానికి గుర్తుగా బీసీసీఐ తరపున అధ్యక్షుడు రోజర్ బిన్నీ ఆసీస్ ప్రధానికి జ్ఞాపిక అందజేశారు. ఇరు జట్ల ఆటగాళ్లను కలుసుకున్నారు. ఇరు జట్ల కెప్టెన్లు రోహిత్, స్మిత్‌కు ప్రధానులు క్యాప్‌లను అందించారు.

## ఉత్తరాది బీజేపీ నేతలు ఫేక్ వార్తలు వ్యాప్తి చేస్తున్నారు: ఎంకే స్టాలిన్

చెన్నై: ఉత్తర భారత రాష్ట్రాలకు చెందిన బీజేపీ నేతలు నకిలీ వార్తలు వ్యాప్తి చేస్తున్నారని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'రాజకీయ ప్రేరేపిత కుట్ర' జరుగుతోందని ఆయన మండిపడ్డారు. బీహార్‌కు చెందిన వలస కార్మికులపై దాడి జరిగినట్లుగా కొన్ని వీడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో డీఎంకే చీఫ్, సీఎం స్టాలిన్ దీనిపై గురువారం స్పందించారు. భారతదేశం అంతటా ఉన్న ప్రజలకు తమ రాష్ట్రం నిలయమని తెలిపారు. 'తమిళులు సోదరభావాన్ని ప్రేమిస్తారు. ఇక్కడి ఉత్తరాది రాష్ట్ర సోదరులకు ఇది బాగా తెలుసు' అన ఆయన అన్నారు.

# ప్రభుత్వ ఉగాది వేడుకలు విశాఖలోనే ..?



అమరావతి, : ఈ ఏడాది తెలుగు సంవత్స రం ఉగాది వేడుకలను విశాఖపట్టణంలోనే నిర్వహించ నున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనా రాజధానికి అదేరోజు మకాం మార్చే అవకాశాలు ఉండటంతో ఉగాది సంబరాలను అక్కడే నిర్వహిస్తారనే ప్రచారం జరుగుతోంది.. మూడు రాజధానులపై ఈనెల 28వ తేదీన సుప్రీం కోర్టులో విచారణ జరగనుంది. అయితే సీఎం జగన్ ఇటీవల జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో తాను విశాఖకు షిఫ్ట్ అవుతున్నట్లు మరోసారి వెల్లడించటంతో పాటు ఉద్యోగులకు సైతం ఇప్పటికే మౌఖికంగా సంకేతాలు అందాయి. ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆవరణలో లేదా బీచ్ కారిడార్‌లో ఉగాది వేడుకలు నిర్వహించే యోచన లో ఉన్నట్లు తెలిసింది. ఈ ఏడాది గ్లోబల్ సమ్మిట్‌తో శుభారంభమైందని ప్రభుత్వం భావిస్తోంది. గత మూడేళ్లుగా కుదిపివేసిన కరోనా సంక్షోభం నుంచి ఇప్పుడే రాష్ట్రం తేరుకుంటున్న నేపథ్యంలో రాష్ట్రానికి పెట్టుబడు లు పెట్టేందుకు ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలు ముందు కు రావటం 16.5 లక్షల కోట్ల పెట్టుబడి, 6 లక్షల మందికి ఉపాధి కలుగుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.. గ్లోబల్ సమ్మిట్‌తో పాటు ఈనెల 29, 30వ తేదీల్లో జీ-20 సదస్సు విశాఖలోనే జరగనున్నందున అంతర్జాతీయంగా రాష్ట్రానికి మరోసారి గుర్తింపు రానుంది. ఇవన్నీ నూతన సంవత్సరంలో కలిసొచ్చే అంశాలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు..ఉగాదితో రాష్ట్రం కొత్తపుంతలు తొక్కే అవకాశాలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. పాలనా రాజధాని తరలింపు సుప్రీం తీర్పుపై అధారపడి ఉన్నప్పటికీ తాత్కాలికంగా క్యాంప్ కార్యాలయాన్ని ఉగాది నాడే లాంఛనంగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు తెలియవచ్చింది. కాగా ఈనెల 14వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు జరగనున్నాయి. ఈ పరిస్థితుల్లో 22న క్యాంప్ కార్యాలయం, ఉగాది వేడుకల నిర్వహణపై సస్పెన్స్ నెలకొంది. గత మూడేళ్లుగా తాడేపల్లి తన నివాసం ఆవరణలోనే ముఖ్యమంత్రి జగన్ కుటుంబ సభ్యులు ఉగాది వేడుకలు జరుపుకుంటున్నారు. పల్లె వాతావరణం ఉట్టిపడేలా అవసరమైన ఏర్పాట్లు చేయటంతో పాటు రాష్ట్ర ఆస్థాన పండితుల పంచాంగ శ్రవణాలతో పెద్దఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటుచేసిన పల్లె శోభ సెట్టింగ్‌లను తొలగించడంతో ఈ ఏడాది విశాఖలో ఉగాది వేడుకలు నిర్వహిస్తారనే ప్రచారం జరుగుతోంది.. తెలుగు సంవత్సరాది పంచాంగ శ్రవణాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విశిష్ట వ్యక్తులకు పురస్కారాల ప్రదానం తదితర ఏర్పాట్లపై నేడో, రేపో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారులతో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

# నిన్ను మరిచిపోలేం..

## ఏనుగు కలీమ్ రిటైర్మెంట్.. ఘన వీడ్కోలు పలికిన అధికారులు..



ప్రస్తుతం ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు పదవి విరమణకు గురైతే భావోద్వేగానికి లోనైన దృశ్యాలు ఎన్నో చూశాం. కాని ఓ ఏనుగు పదవి విరమణకు గురైతే ప్రభుత్వ అధికారులు భావోద్వేగానికి గురైన సంఘటన తమిళనాడు ఫారెస్ట్ ఆఫీసర్స్ బాధాతప్త హృదాయాలతో అందించిన వీడ్కోలుకు ఏనుగు సైతం ప్రతికూలంగా స్పందించింది.

(మిగతా 3లో..)

## ఆఫ్ఘనిస్తాన్‌ను ఉగ్రవాద కార్యకలాపాలకు ఆవాసంగా మార్చద్దు : భారత్



న్యూఢిల్లీ : ఆఫ్ఘనిస్తాన్‌ను ఉగ్రవాద కార్యకలాపాలకు ఆవాసంగా మార్చవద్దని గురువారం భారత్ హెచ్చరించింది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం, శిక్షణనివ్వడం, నిర్వహించడం లేదా నిధులు అందించడం వంటి కార్యకలాపాలకు ఆఫ్ఘనిస్తాన్‌ను వినియోగించరాదని ఓ ప్రకటనలో తెలిపింది. డ్రగ్స్ అక్రమ రవాణా సంస్థలను కూడా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్‌ఎస్‌సి) ఉగ్రవాదుల జాబితాలో చేర్చిందని అన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మాట్లాడుతూ... ఉగ్రవాదులకు ఆశ్రయం, శిక్షణ, ప్రణాళిక, ఆర్థిక సహాయం కోసం వినియోగించకూడదని భారత్ ఆశిస్తోందని అన్నారు. ఆఫ్ఘన్ ప్రజల మానవతా అవసరాలకు ప్రతిస్పందనగా, ఐక్యరాజ్యసమితి విజ్ఞప్తికి ప్రతిస్పందనగా భారత్ మానవతా సహాయాన్ని పంపినట్లు తెలిపారు.

## క్యూబాలో మూడోసారి జరగనున్న కొలంబియా శాంతి చర్చలు

బొగోటా : కొలంబియా ప్రభుత్వానికి, నేషనల్ లిబరేషన్ ఆర్మీ (ఇఎల్‌ఎన్) మధ్య జరగనున్న శాంతి చర్చలకు క్యూబా ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ మేరకు ప్రస్తుత అధ్యక్షుడు గుస్తావో పెట్రో పార్టీ హ్యూమన్ కొలంబియా, ఇఎల్‌ఎన్ పార్టీలు మెక్సికో సిటీ నుండి బుధవారం ఉమ్మడి ప్రకటన చేశాయి. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశాల జాబితాలో కరేబియన్ దీవిని చేర్చడం అన్యాయమని ఈ ప్రకటన తెలిపింది. కొలంబియన్ల మధ్య సయోధ్యకు, శాంతి చర్చలకు క్యూబా ఎప్పుడూ మద్దతుగా నిలుస్తుందని ఈ ప్రకటన పేర్కొంది. త్వరలో క్యూబాలో జరగనున్న శాంతి చర్చలకు రెండు పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు క్యూబాకు వెళ్లనున్నారు.కాగా, ఈ శాంతి చర్చలపై క్యూబా అధ్యక్షుడు మిగ్యుల్ డియాజ్ కానెల్ 'తదుపరి చర్చలకు మా ప్రభుత్వం తరపు అభ్యర్థనను ఇరు పార్టీలు అంగీకరించడం మా ప్రభుత్వానికిచ్చిన గౌరవం. ఈ చర్చలు సోదర దేశంలో శాంతి చేకూర్చడానికి దోహదం చేస్తాయి' అని ట్వీట్ చేశారు. మొదటి దఫా చర్చలు వెనిజులాలోని కారకాస్‌లో జరిగాయి. రెండో దఫా చర్చలు మెక్సికో సిటీలో జరుగుతున్నాయి. ఈ సమావేశాల తదనంతరం మూడో దఫా చర్చలు క్యూబాలో జరగనున్నాయి. మొటదటి రెండు శాంతి సమావేశ చర్చల్లో క్యూబా పాల్గొంది.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?

అయితే రండి.

రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్

మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)

రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం

అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి

AP : 88869 11944

TS : 76600 27678, 88860 90484

# యువతకు పట్టం టిడిపితోనే సాధ్యం

**తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి**

**మొదటి ప్రాధాన్యత ఓటుతో శ్రీకాంత్ ను గెలిపించాలి**

**మోసకారి ప్రభుత్వానికి పట్టభద్రులు బుద్ధి చెప్పాలి**

**పట్టభద్రుల ఓటే రేపటి భవిష్యత్తుకు పునాది**

**యువతను మభ్యపెడుతున్న వైసిపి ప్రభుత్వం**

**ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు పట్టభద్రుల చేతిలోనే**



పర్చూరు, మార్చి 09, ప్రజాపాలన : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, యువత భవిష్యత్తుకు బంగారుబాట, తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, తెలు గుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగం గా, గ్రాడ్యుయేట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ, ఇంకొల్లు, కారంచేడు, చిన్నగంజాం మండలాల్లో విస్తృ త ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, రాష్ట్ర పునర్ని ర్మాణం కోసం, పట్టభద్రుల భద్రత కోసం, తెలుగు దేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పాలనలో, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉ న్నారన్నారు. వైసిపి పాలనలో ఉ ద్యోగులు, యువత, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి అమలు కాని హామీలు, మోసకారి మాటలతో, ప్రజలందరినీ నయవంచనకు గురిచేసాడ న్నారు. ఏడాదికి ఒక జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ వేస్తామని, ప్రగల్బాలు పలికి, నిరుద్యోగ యువతను నట్టేట ముంచాడన్నారు. ఉద్యోగుల ఓట్ల కోసం, సీపీఎస్ రద్దు చేస్తామని మాయమాటలు చెప్పాడని, మూడున్నర ఏళ్లు గడిచినా, ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. పట్టభద్రుల భవిష్యత్తును సర్వనాశనం చేసి, ఒకటో తారీకు ఇవ్వాల్సిన జీతాలను ఇవ్వకుం డా, ఉద్యోగుల కుటుంబాలను మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న, సైకో జగన్‌కు గుణపాఠం చెప్పాలంటే, ఎమ్మెల్సీ ఎన్ని కల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మీ భవిష్యత్తును, జీతభత్యాలు, జీపీఎఫ్ ఖాతాల్లో సొమ్మును కాపా డుకో వాలంటే తెలుగుదేశంపార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. మార్చి13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కు, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, తెలుగుదేశం పార్టీని బలపరచాలన్నారు.సమస్యల పరిష్కారానికి, యువత తరపున ప్రభుత్వంపై పోరాడేందుకు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి శ్రీకాంత్ కి ఓటు వేసి, ప్రభుత్వం మెడలు వంచాల న్నారు. అన్ని వర్గాల ప్రజల ను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి కి బుద్ధి చెప్పేందుకు, ఎమ్మెల్సీ ఎన్నికలే సువర్ణ అవకాశమ న్నారు. ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు, వైసిపినాయకులు దొంగఓట్లతో, దోచుకున్న సొమ్ముతో, మభ్యపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. వైసీపీప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందు కు మేధావులు, ఉ ద్యోగులకు ఈ ఓటు ఒక వజ్రాయుధం అన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాల నతో విసుగెత్తిపోయారన్నారు. విజ్ఞులైన పట్టబద్రులు, ఉద్యోగులు, మేధావులు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకొని, అరాచక, అస మర్థ దోపిడీ పాలనకు, చరమగీతం పాడాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు మేధావులు, వేసే ఈ ఓటు త్వరలో జరిగే సార్వత్రిక ఎన్ని కల్లో దిశా నిర్దేశం కానుందన్నారు. రాష్ట్ర పునర్ నిర్మాణం, యువత ఉజ్వల భవిష్యత్తుకు, తెలుగుదేశంపార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎక్కడా ....?



రాజుపాలెం, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రమైన రాజుపాలెంలో అంబటి రాంబాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా 14-10-2021న వ్యవసాయ మార్కెట్ యార్డుకు శ్రీకారం చుట్టారు.నాటినుండి నేటి వరకు అక్కడ నిర్మాణ పనులు నత్తనడకను తలపిస్తున్నాయి. భూమి పూజ చేసి ఏళ్ళు గడుస్తున్నా పనుల్లో మాత్రం వేగం కనిపించలేదు. రైతుల పండిచుకున్నమామిడి, మునగ,టమాట,రకరకాల పంటలను ఇటు పిడుగురాళ్ల అటు సత్తనపల్లి ప్రైవేట్ మార్కెట్లకు విక్రయించుకుంటూ వేసిన పంటకు గిట్టుబాటు లేక నానా ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మార్కెట్ పనులు త్వరగా పూర్తిచేసి రైతులకు అవసరమైన సీసీఐ పాయింట్లు రైతు బజార్లను కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని రైతులు కోరుతున్నారు.

## చిరు వ్యాపారులు కు చేయూత...

**కందుకూరు.నియోజకవర్గ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు**



కావలి మార్చి 9 (ప్రజాపాలన)తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నిరుపేదలైన ముగ్గురు వీధి వ్యాపారులకు, కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ లిఇంటూరి నాగేశ్వరరావు గురువారం తోపుడుబండ్లు అందజేశారు. వలేటివారిపాలెం మండలం వలేటివారిపాలెం గ్రామానికి చెందిన షేక్ చిన్నఫరీద్,లింగసముద్రం మండలం చినపవని గ్రామానికి చెందిన కుందుర్తి వేణు, కందుకూరు పట్టణంలోని 19వ వార్డు గోకరాజు పాలెంకు చెందిన దండే వెంకటేశ్వర్లు కు ఇంటూరి నాగేశ్వరరావు తోపుడుబండ్లు అందించారు. చిరువ్యాపారులు స్వయంశక్తితో ఆర్థికంగా ఎదిగేందుకు తోపుడు బండ్లు అందజేస్తున్నానని, పేదలకు ఏ కష్టం వచ్చినా నేనున్నాను అని నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇచ్చారు.నా వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటానని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. లబ్దిదారులు ఇంటూరి నాగేశ్వరరావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాల్ రావు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ నాయబ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులపై దృష్టి: ఎంపీపీ జడ్పిటిసి

గోకవరం ప్రజాపాలన మార్చ్ 9వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించిందని గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి జడ్పిటిసి దాసరి శ్రీరంగా అన్నారు. గోకవరంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుటి వీధిలో సుమారు రూ.10 లక్షల మండల పరిషత్, గ్రామ పంచాయతీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతులుపై దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వరసాల కుమారి గ్రామ సర్పంచ్ కొమరం శ్రావణి, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, ఎంపీటీసీలు తోలేటి రమ్యశ్రీ, నరాలశెట్టి గౌతమి, ఉనుకూరి అసిరమ్మ వరసాల ప్రసాద్ సుంకర వీరబాబు, నరాలశెట్టి నర్సయ్య, తోలేటి రాంప్రసాద్ పాల్గొన్నారు.


## ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసిపి అభ్యర్థులను గెలిపించి, రాష్ట్రా భివృద్ధికి సహకరించండి

**ఎమ్మెల్సీ ఎన్నికల విస్తృత ప్రచారంలో వైసిపి ఇంచార్జ్ వెంకటేష్ పిలుపు**



చీరాల, మార్చి 09, ప్రజాపాలన : ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసిపి అభ్యర్థులను గెలిపించి, రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల విస్తృత ప్రచారంలో వైసిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు పిలుపునిచ్చారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లతో, వైసిపి ఇంచార్జ్ వెంకటేష్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, సంక్షేమ పథకాలను ఇంటింటికి అందజేస్తున్న, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులను గెలిపించి, కృతజ్ఞత చూపుకోవాలని, వైఎస్ఆర్సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంక టేష్ బాబు పిలుపునిచ్చారు. చీరాల మున్సిపల్ పరిధిలోనూ, చీరాల మండలం, తోటవారిపాలెం గ్రామం వీవర్స్‌కాలనీ, తదితర పలు ప్రాంతా ల్లో ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల (తూర్పు రాయలసీమ) పట్టభద్రుల వైఎస్సార్ సిపి అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి, వైసిపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర రెడ్డి లకు, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, అత్యధిక మెజా రిటీ తో గెలిపించాలని కోరుతూ, ఓటర్లను అభ్యర్థిస్తూ, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్ విస్తృత ప్రచారం నిర్వ హించారు. పట్టభద్రుల ను,ప్రభుత్వ ప్రైవేట్ ఉపాధ్యాయులను కలిసి, ఈ నెల 13వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో, మొదటి ప్రాధా న్యతా ఓటును, వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులకే వేసి, గెలిపించాలని కోరుతూ, ప్రచార కరప త్రాలు పంపిణీ చేశారు. ప్రచార కార్యక్రమంలో వైసిపి ఇన్చార్జి వెంకటేష్ తో పాటు, మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు మించాల సాంబశివరావు, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, నాదెండ్ల కోటేశ్వరరావు, నాదెండ్ల సురేష్, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

## శాసనమండలి ఎన్నికలుపార్టీల నాయకులతో ఎన్నికల అధికారిజిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సమావేశం ఏర్పాటు



పల్నాడు జిల్లా: శాసనమండలిఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికిరాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. విజయకృష్ణన్ అన్నారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో గురువారం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో ఆమె సమావేశం నిర్వహించారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి రాజకీయ పార్టీలు వ్యవహరించాల్సి వుందని కలెక్టర్ తెలిపారు. బి.ఎల్.ఓ.ల ద్వారానే ఓటర్ల స్లిప్పులను ఓటర్లకుఅందజేస్తున్నామన్నారు. శాసనమండలి ఎన్నికలలో బ్యాలెట్ పత్రాల ద్వారానే ఓట్లు వేయాల్సి ఉన్నందున ఓటర్లకు అవగాహన కల్పించాలని కలెక్టర్ వివరించారు. రాజకీయ పార్టీల ఏజెంట్లను ధృవీకరించిన తదుపరి ఎన్నికల బూత్ లోకి గుర్తింపు కార్డులతోఅనుమతిస్తారన్నారు. దీనికోసం ముందస్తుగా ఏజెంట్ల ఫొటోలు, ధృవీకరణ పత్రాలను ఎన్నికల అధికారులకు ఇవ్వాల్సి ఉందన్నారు. పోలింగ్ బూత్ కి సెల్ ఫోన్లు అనుమతించేది లేదన్నారు. బాపట్ల జిల్లాలోని 13 మండలాల్లో శాసనమండలి ఎన్నికలు జరుగుతాయన్నారు. 13వ తేదీన ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఆమె తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రాథమిక సౌకర్యాలు కల్పించామని వివరించారు. ఓటర్లకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు వేసిన పలు ప్రశ్నలు, సందేహాలను ఆమె నివృత్తి చేశారు.చీరాలనియోజకవర్గంలో బోగస్ ఓట్లు తొలగించాలని కోరుతూ సి.పి.ఐ. కార్యదర్శి పి. శింగరకొండ, సి.పి.ఎమ్. కార్యదర్శి గంగయ్యలు జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు.సమావేశంలో డి.ఆర్.ఓ. కె. లక్ష్మీశివజ్యోతి, చీరాల ఆర్.డి.ఓ. పి. సరోజిని, గ్రాడ్యుయేట్ ఎమ్.ఎల్.సి. స్వతంత్ర అభ్యర్థిగా ఎన్. శామ్యేల్ మోజస్, టి.డి.పి. నాయకులు ఏ. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పేడు లో ఎమ్మెల్సీ ప్రచారం ఘనవిజయం



ఏర్పేడు ప్రజాపాలన ప్రతినిధి:ఏర్పేడు గ్రామంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మరియు సర్పంచుల సంఘం అధ్యక్షుడు నలపాళ్యం శివయ్య, దామోదర్ రెడ్డి, జల్లి కృష్ణయ్య, చిన్నన్న మరియు కార్యకర్తలందరూ ఏర్పేడులు ఇంటింటికి వెళ్లి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి ని మరియు ఉ పాధ్యాయుల ఎమ్మెల్సీ పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డిని పట్టభద్రులందరూ భారీ మెజారిటీతో గెలిపించాలని వారి యొక్క సేవలను ఉ పయోగించుకోవాలని ప్రచారంలో డాక్టర్సిపాయి సుబ్రమణ్యం ప్రచారం నిర్వహించడం జరిగింది. మార్చి 18వ తేదీన "మా నమ్మకం నువ్వే జగన్" అనే కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్లకు, గృహసారదలకు పట్టుదలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం తెలియజేశారు.

## ప్రతి మహిళాను గౌరవించాలి: పాస్టర్ వెసపోగు విజయబాబు



గుడివాడ : తల్లి, భార్య, అక్క, చెల్లేమ ఇలా ప్రతి మహిళలను గౌరవించాలని వెశపోగు జాకబ్, లవ్ అండ్ కంపెజ్సెన్ మినిస్టిరిస్ పాస్టర్ వెశపోగు విజయబాబు అన్నారు. బుధవారం రాత్రి స్థానిక గుడ్‌మెన్ పేటలోని వెశపోగు జాకబ్ లవ్ అండ్ కంపెజేషన్ మినిష్టరీస్ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరిచంకుని వివిధ సంఘలకు చెందిన పాస్టర్ల సతీమణులను దుశాల్వ, పూలదండలతో సత్కరించారు. ఈ సందర్బంగా పాస్టర్ విజయబాబు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తన తల్లితో పాటు పలువురు మహిళాలను ఘనంగా సత్కరించడం అనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కోనుగోలు కేంద్రాలను తెరవాలి: సిపియం




గుడివాడ : మూసివేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.సి.పి రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్‌డివో కార్యాలయం వద్ద మూసివేసిన ధాన్యం కోనుగులు కేందలను తెరవాలని, ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలని, రైతు నుండి ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతుసంఘం, కౌలు రైతుసంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి రజిని, అఫీజా తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కరణం బలరామ్



చీరాల, మార్చి 09, ప్రజాపాలన : చీరాల మునిసిపల్ పరిధిలోని, శ్రీనివాసనగర్ లోని, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపం లో జరిగిన, పద్మశాలీయ బహెూత్తమ సంఘ ఉపాధ్యక్షులు మునగపాటి వెంకటేశ్వర్లు కుమార్తె శిరీషరాణి, యశ్వంత్ ల వివాహ వేడుకలలో, చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఎమ్మెల్యే బలరామ్ తో పాటు, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు (హైమా సుబ్బారావు), మాజీ సర్పంచ్ చుండూరు వాసు, మున్సిపల్ కౌన్సిలర్లు కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, దాసరి రామకృష్ణ, గోలి గంగాధర్, తదితరులు ఉన్నారు.

# ఏనుగు కలీమ్ రిటైర్మెంట్..

(మొదటి పేజీ తరువాయి)



అటవీశాఖలో పనిచేసి రిటైర్ అయిన ఓ ఏనుగుకు ఘనంగా వీడ్కోలు పలికారు అధికారులు. తమిళనాడు అటవీ శాఖకు చెందిన ఏనుగు/ కుమ్కీ అనమలై కలీమ్.. అడవి ఏనుగులను పట్టుకోవడంలో లేదా తరిమికొట్టడం కోసం పనిచేసింది. ఈ క్రమంలో 60 ఏళ్లు రావడంతో పదవీ విరమణ చేసింది. దాని పదవీ విరమణకు గుర్తుగా కోజికముతి ఏనుగు శిబిరంలో ఆ ఏనుగుకు ఐదుగురు ఫారెస్ట్ రేంజర్లు, ఇతర ఏనుగులు గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. కలీం.. మణి, కరుప్పన్ అనే అడవి ఏనుగును పట్టుకోవడం విజయవంతమైంది. ఇది కలీం 100వ ఆపరేషన్ అని, అయితే ఓ ఏనుగు సత్యమంగళం టైగర్ రిజర్వ్‌లో అదృశ్యమైందని అధికారులు చెప్పారు. కలీం కేవలం తమిళనాడులోనే కాకుండా కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ వంటి పొరుగు రాష్ట్రాలలో కూడా కార్యకలాపాలలో భాగస్వామి అయ్యింది. దీని పదవీ విరమణ ఐదు దశాబ్దాలుగా సాగిన అద్భుతమైన కెరీర్‌కు ముగింపు పలికింది. వన్యప్రాణుల రక్షణకు కలీమ్ చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని అధికారులు పేర్కొన్నారు. కలీమ్ డిసెంబర్ 1972లో ఎస్సీఎల్ నుంచి తీసుకొచ్చారు. కోజికముతి ఏనుగు శిబిరంలో దాని మహౌత్ పళనిసామి శిక్షణ ఇచ్చారు. పళనిసామి మరణానంతరం ఆయన మేనల్లుడు మణి.. కలీం మహౌట్‌గా మారారు. ఇతర కుమ్కీల లాగా పొడుగ్గా లేకపోయినా, కలీమ్ పొడవాటి శరీరం, దాదాపు ఐదు టన్నుల బరువు కలిగి ఉంది. అది తన బలం, నిర్భయతకు ప్రసిద్ధి. ఏనుగులు దూకుడుగా మారే మాస్త్ కాలంలో కూడా అన్ని పరిస్థితులను సజావుగా నిర్వహించగల ఈ ఏనుగు సామర్థ్యాన్ని మణి ప్రశంసించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి: నూజివీడు మండలం మీర్జాపురం వద్ద గురువారం వేగంగా వచ్చిన లారీ బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో బాపులపాడు మండలం బిళ్ళనపల్లి గ్రామానికి చెందిన వెలగ ప్రభాకరరావు (68), కాకుమాను రాంప్రసాద్ (40) లు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నూజివీడు రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కృష్ణాజిల్లాలోని గన్నవరం నియోజకవర్గంలో గల బాపులపాడు మండలం బిళ్ళనపల్లి గ్రామానికి చెందిన ప్రభాకరరావు, రాంప్రసాద్ లు నూజివీడు హనుమాన్ జంక్షన్ ప్రధానమైన రోడ్డులో బైకుపై వెళుతుండగా నూజివీడు నుండి హనుమాన్ జంక్షన్ వైపు వెళుతున్న లారీ వేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలియజేస్తున్నారు. నూజివీడు- హనుమాన్ జంక్షన్ రోడ్డులో ఉన్న ప్రధానమైన ఎం ఎన్ కె రహదారిలో బిళ్ళనపల్లి అడ్డరోడ్డు ప్రమాద భరితంగా పరిణమించిందని ప్రజలు తెలియజేస్తున్నారు. స్పీడ్ బ్రేకర్లు, స్టాపర్స్, వార్నింగ్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పలు ప్రజాసంఘాల నేతలు, పలువురు సామాజిక వేత్తలు సూచిస్తున్నారు. ఈ దిశగా సంబంధిత ప్రభుత్వాధికారులు అడుగులు వేయాలని ప్రజలు ముక్తకంఠంతో కోరారు.

## వృద్ధులకు పండ్లు పంపిణి



గుడివాడ : మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా వెంకటరమణ(బాబ్జీ) చనిపోయి ఏడాది అయిన నేటికి అయన ప్రతి ఒక్కరికి గుర్తు ఉండిపోవడం అయన మంచితానానికి గుర్తు అని పెన్నుమోతు వంశీకృష్ణ అన్నారు. గురువారం స్థానిక పాటిమిద గల కరుణాపీఠంలోని వృద్ధుల అశ్రంలో అడపా బాబ్జీ జ్ఞాపకార్ధంగా వృద్ధులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో చందు, ఆంజనేయులు, కె.కె.డి ప్రసాద్, పల్లపోతు మరళీ, తదితరులు పాల్గొన్నారు.

## వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో 130వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి 9 :స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 130వ రోజు మురుకొండపాడు కి చెందిన యార్లగడ్డ వెంకాయమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా వారి కుమారుడు వై.సురేష్ బాబు సహకారంతో దాదాపు 320 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

# గురజాల దంపతులు పూలేకు నిజ మైన వారసులు: మేకల



గుంటూరు: ఆనాటి మహాత్మా జ్యోతి రావ్ పూలే,శ్రీ మతి సావిత్రి బాయ్ పూలే యొక్క ఆశయాలను ప్రజలలోకి తీసుకొచ్చి,బడుగు,బహుజనుల సేవచేయాలనే తపన చూస్తుంటే , గురజాల శ్రీ నివాసరావు,రమాదేవిలు నిజమైన వారసులనీ గుంటూరు జిల్లా ఎపిటిఎఫ్ (1938) ప్రదాన కార్యదర్శి మేకల సుబ్బారావు కొనియాడారు.మహిళా దినోత్సవం సందర్భంగా గుంటూరులో ఎపిటిఎఫ్ వారిచే,కమ్మజన సేవాసమితి వారిచే ఉత్తమ మహిళగా అవార్డు ను అందుకున్నారు.ఈ సందర్భంగా గురజాల రమాదేవి వారి తల్లిదండ్రు లకు ఎనిమిదోవ సంతానం అని,పదోవ తరగతిలోనే చదువు మానవలసిన ,పరిస్థితి నుండి నేటి వరకు ఆమె జీవిత విశేషాలు ను వివరించారనీ ,ఆనాడు శ్రీ మతి సావిత్రి బాయ్ పూలేని కూడ భర్త శ్రీ జ్యోతి రావ్ పూలే సహాకారంతోనే చదువు పూర్తి చేసి,తోటి మహిళల కు చదువుకునేటట్లు చేసిందనీ, నేడు కూడ శ్రీ గురజాల శ్రీనివాసరావు సహాకరంతోనే ఈ స్ధాయుకు వచ్చారనీ మేకల సుబ్బారావు తెలిపారు. జి.ప .ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సత్యనారాయణ ప్రసాద్ మాట్లాడుతూ గురజాల రమాదేవి శ్రీనివాసరావు దంపతులు పేద విద్యార్థులకు అనేక సేవలు చేసారనీ,ఇటివల కమ్మజన సేవా సమితి వారి ఆర్ధిక సహకారం తో సుమారు 40మంది పూర్వ విద్యార్థులకు ఒక్కొక్కరికి 5,000/- చొప్పున ప్రతిభ ఉన్న వారికి ఆర్ధిక సహాకారం చేయుంచారనీ కొనియాడారు. ఉపాధ్యాయులు బత్తుల ముత్యాల రావు మాట్లాడుతూ కమ్మజన సేవాసమితి వారిచే గురజాల శ్రీనివాసరావు యొక్క కృషి తో మన పాఠశాల పూర్వ విద్యార్థులకు ఆర్ది సహాయం అందటం చాలా సంతోష దాయకంగా ఉ ందని అన్నారు.ఈ కార్యక్రమాలలో ప్రాధమిక పాఠశాల ప్రదానోపాద్యులు గురజాల శ్రీనివాసరావు ఉ పాధ్యాయులు ఇషాఫ్ ఖాన్ ,పి.యస్.పి కోటేశ్వరరావు, సత్యకాంత్ బాబ్జీ, మతి వసంత లక్ష్మి, కల్యాణి, దాస్ శ్రీనివాసరావు, పి.డి.కిషోర్, బి.సరోజనీదేవి, పాతూరి క్రిష్ణ కుమారి, జయసుధ .తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమ్మజన సేవాసమితి వారు ఇచ్చిన చెక్కులను ప్రధానోపాధ్యాయులు కె.సత్యనారాయణ ప్రసాద్ చేతుల మీదగా పంపిణీ చేసారు.

## అధికారులు ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదు.. చర్యలు తీసుకుంటాం



పల్నాడు జిల్లా నరసరావుపేట మార్చి 9: ఎపి ఫుడ్ స్టేట్ కమిషన్ ఛైర్మెన్ సిహెచ్. విజయ ప్రతాప్ రెడ్డి పల్నాడు జిల్లా పర్యటనలో భాగంగా ఈరోజు ఉదయం నందిగామ అంగన్వాడి సెంటర్, ప్రభుత్వ పాఠశాలలు, మొబైల్ డిస్పెన్సరీ యూనిట్, సత్తనపల్లి ఎం. ఎల్. సి పాయింట్ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూనేడు పాఠశాలలను అంగన్వాడి సెంటర్ సందర్శించి పలు సూచనలు జారీ చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా అధికారులు ఎవరు కక్కుర్తి పడవద్దు అని సూచించారు .ప్రభుత్వం పిడియస్, అంగన్వాడీ,యండి.యం. సోషల్ వెల్ఫర్ హాస్టల్స్ ,పి యం. మాతృ యోజన పథకం వంటి పథకాలు చిన్న చిన్న పొరపాట్లు గుర్తించడం జరిగిందన్నారు.అధికారులు ఎవరు తప్పు చేసిన ఉపేక్షించ కుండ శాఖపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది.పిడియస్ వ్యవస్థ పై పలు ఫిర్యాదులు రావడం జరిగింది ప్రజల దగ్గర నుంచి డబ్బులు అధికం గా వసూలు చేస్తున్నారు అని కమిషన్ దృష్టికి రావడం జరిగిందని క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన కోసం తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.పేదలకు కడుపు నిండే కార్యక్రమాలలో తప్పులు చేయడం సరి కాదన్నారు.చిన్నారుల కోసం పేదల కోసం పోషక విలువలుగల ఫోర్టిఫైడ్ రైస్ ను ప్రభుత్వం అందిస్తున్నదని దానిని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరడం జరిగింది అన్నారు.అధికారులు ఎవరు తప్పు చేసిన తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎం డి యు పాయింట్లు నుండి కొనుగోలు చేయాలని ఆయన ప్రజలను కోరారు. భోజన అనంతరం క్రోసూరు మండలం బీసీ హాస్టల్, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం, ఏపీ మోడల్ స్కూల్ పిడుగుపాటు తండా తదితర ప్రాంతాలలో పర్యటించి తనిఖీలు నిర్వహించిన అనంతరం సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సప్లై అధికారులు మోహన్ బాబు, వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొర్లగుంట సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎండిఓ

నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి:నూజివీడు నియోజకవర్గ పరిధిలోని



ముసునూరు మండలం కొర్లగుంట గ్రామపంచాయతీ సచివాలయాన్ని ఎండిఓ జి రాణి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎండిఓ రాణి మాట్లాడుతూ విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సిబ్బందిని సహించేది లేదని హెచ్చరించారు. లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని సూచించారు. వివిధ రకాల రికార్డులను తనిఖీ చేశారు. అన్ని రకాల సంక్షేమ పథకాలకు సంబంధించి ఆన్లైన్ చేయాలని, స్పందన సమస్యలు సకాలంలో పరిష్కరించాలని అన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోతే కారణాలను అర్జీదారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. సిబ్బంది హాజరు శాతం, పనితీరును సునిసితంగా పరిశీలించారు. జటిలమైన సమస్యలు ఎదురైతే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. జగనన్న కాలనీలలో పేదల ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని అన్నారు. ప్రారంభం కానీ గృహ నిర్మాణ యజమానులకు అవగాహన కల్పించి, గృహ నిర్మాణం వైపు అడుగులు వేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

## జిల్లాలో ఉన్న పిల్లలకు వైద్య ఆరోగ్యశాఖ ఇతర శాఖలు దాతల సహకారంతో వైద్య పరికరాలు ఏర్పాటుచేసి వైద్య సేవలు అందించాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 9 (ప్రజాపాలన ప్రతినిధి) : జిల్లాలో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు ప్రభుత్వ సహాయంతో పాటు వైద్య ఆరోగ్య శాఖ, ఇతర శాఖల అధికారులు, దాతల సహకారంతో వారికి అవసరమైన వైద్య పరికరాలు, ఇతర వ్యాయామ పద్ధతులను ఉపయోగించి సమసమాజంలో అంతా కలిసిపోయి జీవించేలా చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని మహాత్మ గాంధి మున్సిపల్ బాలుర హై స్కూల్ ఆవరణలో గురువారం ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సమగ్రశిక్ష శాఖలోని సహిత విద్యా విభాగం సహకారంతో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. సమగ్ర శిక్ష శాఖ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష నిధుల ద్వారా సహిత విద్యా విభాగానికి విడుదల చేసిన రూ.2,90 లక్షలను ప్రాధాన్యత క్రమంలో వైద్య నిర్ధారణ, పరికరాల పంపిణి కోసం ఒక్కో మండలానికి రూ.10 వేల రూపాయలు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఆ నిధులతో జిల్లా వ్యాప్తతంగా 380 మంది పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం పరికరాల పంపిణి, వైద్య సేవలకు ఆ నిధులను వినియోగించాలని ఇప్పటికే ఆ శాఖ అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లలో ప్రత్యేక అవసరాలున్న పిల్లలు ఇబ్బందులు పడకూడదన్నారు. ఇప్పటికే సత్తెనపల్లి, పిడుగురాళ్ళ ప్రాంతాల్లో ఈ తరహా వైద్య శిభిరాలు పూర్తి చేయడం జరిగిందని, నరసరాపేట పట్టణంలో జరుగుతున్న వైద్య శిభిరం కార్యక్రమాన్ని ఉపయోగించుకొని సమగ్ర శిక్ష (సహిత విద్యా విభాగం ) ద్వారా ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు ప్రయోజనాలు పొందాలని తల్లి దండ్రులకు సూచించారు. పిల్లలకు అవసరమైన అన్ని వైద్య సేవలను సక్రమంగా నిర్వహించి, మేలు జరిగేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పిల్లకు సంబంధించిన వైద్య శిభిరంలో గైనకాలజిస్టు, ఆదియాలజిస్ట్, ఆప్తమాల్జిస్ట్, ఆర్థోఫెడిక్ విభాగాల వైద్యులుచే చేపట్టిన మెడికల్ క్యాంప్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. వైద్య సేవలు పొందిన పిల్లలకు వైద్యశాఖ సూచనల మేరకు అవసర మైన వైద్య పరికరాలు పంపిణి, వైద్య సహాయం అందించ బడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం వైద్య సేవల విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నరసరావు పేట మండల విద్యా శాఖ అధికారిణి కే.జ్యోతి కిరణ్, నరసరావు పేట పట్టణ ఏరియా ఆసుపత్రి ఆర్.ఎం.ఓ కే.ఎస్. దయానిధి, సమగ్ర శిక్ష ఎ.ఎం.ఓ పి. శ్రీనివాసరావు, ఎ.ఎల్.ఎస్.ఓ కే. శ్రీనివాసరావు, బాలుర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవి కాంత్ తదితరులు పాల్గొన్నారు.


PAY BACK TO SOCIETY
SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
| --- | --- | --- |
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శుక్రవారం 10, మార్చి 2023

### ప్రధాని చేస్తే ఒప్పు, ప్రతిపక్ష నేత చేస్తే తప్పు

రాహుల్ గాంధీ మళ్లీ తప్పులో కాలేశారా? జోడో యాత్రతో సంపాదించుకున్న కొద్దో గొప్పో పేరు కాస్తా కేంబ్రిడ్జ్‌లో ఆవిరయిందా? బీబీసీ డాక్యుమెంటరీ వివాదం నుంచి హిండెన్‌బర్గ్ అదానీ కల్లోలం దాకా ఉక్కిరిబిక్కిరి అయిన బిజెపి, కేంద్రప్రభుత్వం రూపొందించిన జాతీయ, విజాతీయ విరుగుడు వ్యూహంలో అసంకల్పితంగా చిక్కుకుని రాహుల్ సెల్ఫ్ గోల్ చేసుకున్నారా? ఈ ప్రశ్నలు ఏమంత అప్రధానమైనవి కావు. ఎందుకంటే, రాహుల్ గాంధీ మాట్లాడే మాటలపై బిజెపి చాలా ఆశలు పెట్టుకున్నది. ఇంగ్లండ్ పర్యటన ముగియలేదు. పాల్గొనవలసిన కార్యక్రమాలు ఇంకా ఉన్నాయి. ఇదే ఊపు మీద కొనసాగితే, తమకు లెక్కలేనన్ని ఆయుధాలు దొరికినట్టేనని బిజెపికి సంబరంగా ఉన్నది. విదేశాలకు వెళ్లి ఇంటిపరువు తీస్తున్నాడని, చైనాను పొగుడుతున్నాడని చేస్తున్న విమర్శ సాధారణ ఓటర్లను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. అందుకని, ఆహార్యాన్నీ, కేశసంస్కారాన్నీ కూడా పట్టించుకోకుండా జనంలో కలిసిమెలిసి తిరిగిన ఒక జనయాత్రికుడిని, దేశప్రతిష్ఠను ధ్వంసం చేయడానికి కిరాయిమనిషి వలె ప్రయత్నిస్తున్న ద్రోహిగా చిత్రించడానికి శాయశక్తులా ప్రయత్నం జరుగుతున్నది. ఒక పాదయాత్ర చేసినంత మాత్రాన రాహుల్ గాంధీకి కొత్త శక్తులు సమకూరాయని, వచ్చే ఏడాది ఎన్నికలలో ప్రత్యామ్నాయానికి ఆయన సారథ్యం వహిస్తాడని కాదు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే, దేశంలో తిరిగి బిజెపి ప్రభుత్వమే వస్తుంది. ఇప్పుడున్నన్ని సీట్లు కూడా రావచ్చు. ఇదే పరిస్థితి ఇదే తీరుగా కొనసాగితే, 2024లో కనీసపు గెలుపు అయితే ఖాయంగాను, అదనపు మెజారిటీ అనిశ్చితంగాను లభించవచ్చు. ఇప్పటికీ, ఎన్నికలు జరిగే వేళకీ నడుమ ఉన్న పదమూడు, పధ్నాలుగు నెలల కాలంలో జరిగే రాష్ట్రాల ఎన్నికలు, సంభావ్యత కలిగిన అనేక జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు రాజకీయాలను ప్రభావితం చేస్తాయి. బిజెపి లక్ష్యం తిరిగి ఎన్నిక కావడం మాత్రమే కాదు, 2019 మాదిరిగా, వీలయితే, అంతకంటె ఎక్కువ స్థాయిలో విజయం సాధించాలి. అప్పుడు మాత్రమే తన 'ప్రాజెక్టు' నిరాఘాటంగా కొనసాగుతుంది. అందుకుగాను, ప్రతిపక్షాల కూటమి ఏర్పడడానికి ఉండే అన్ని అవకాశాలనూ భగ్నం చేయడం, ముఖ్యంగా, చిన్నచిన్న, స్థానిక రాజకీయ పక్షాలకు ఇరుసుగాను, గొడుగుగాను వ్యవహరించగలిగిన కాంగ్రెస్‌ను మరింతగా బలహీనం చేయడం బిజెపి అవసరం. రాహుల్ కొంచెం జాగ్రత్తగా ఉంటే బాగుండేది కదా, అనుకునే శ్రేయోభిలాషులుంటారు. రాజకీయాలలో ఆచితూచడం అవసరమే. కానీ, అతిజాగ్రత్తలు అడుగే పడనీయని అవరోధాలుగా మారే ప్రమాదమూ ఉంటుంది. అట్లా మాట్లాడకుండా కాంగ్రెస్ నాయకుడికి గత్యంతరమేమున్నది? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టమే. ఎమర్జెన్సీ తరువాత జనతా హయాంలో ఇందిరాగాంధీని ఒక రోజు అరెస్టు చేశారు. ఆ తరువాత ఆమె ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లారు. ఎవరో విలేఖరి ఆమె జైలు అనుభవం గురించి ప్రశ్నించబోతే, ఇందిర, ఈ పత్రికాసమావేశంలో 'ఇండియా గురించి నేను చెడుగా మాట్లాడను' అని సమాధానం చెప్పారట. ఇందిరకు దగ్గరగా ఉండి, లండన్‌లో స్థిరపడిన ఒక సూపర్ సీనియర్ జర్నలిస్టు మొన్న రాహుల్‌కు ఈ ఉదంతాన్ని గుర్తుచేయడమే కాకుండా, నేర్చుకొమ్మన్నాడట. పరాయిదేశంలో ఉన్నప్పుడు స్వదేశం గురించి చెడుగా మాట్లాడకపోవడం ఒక పరిపక్వత అన్న అభిప్రాయం ప్రచారంలో ఉన్నది. ఏ దేశమేగినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్నాడు కవి. కానీ, సమస్య ఏమిటంటే, దేశమూ, దేశాన్ని పాలించే ప్రభుత్వాలూ ఒకటేనా? దేశంలో సమస్యలను ప్రస్తావిస్తే, దేశం గురించి చెడు మాట్లాడినట్టా? సర్వమత సమ్మేళనంలో మాట్లాడడానికి వెళ్లిన వివేకానందుడు, భారతదేశంలో ఆకలితో అల్లాడిపోతున్న జనం గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. వారికి మీరు మతాన్ని ఇవ్వచూపుతున్నారు, కానీ, వారికి అన్నం కావాలి, అని క్రైస్తవ మిషనరీలను ఉద్దేశించి అన్నారాయన. ఆనాటి దేశం వలసపాలనలోని దేశమే కావచ్చు, కానీ, నికృష్టపేదరికాన్ని పరదేశంలో ప్రస్తావించడాన్ని తప్పుబట్టగలమా? దేశంలోని వాస్తవిక పరిస్థితుల ప్రస్తావన ఎప్పుడూ అగౌరవపరచడం కాదు, వాటిని సరిదిద్దడంలో బాధ్యతాయుత వ్యక్తుల సంస్థల వైఫల్యాన్ని చెప్పడం కూడా దేశాన్ని అగౌరవపరచడం కాదు. 1977లో జనతా ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా ఉన్న అటల్ బిహారీ వాజపేయి ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో ప్రసంగిస్తూ, అత్యవసర పరిస్థితిని భారత ప్రజలు ఎట్లా ఓడించిందీ చెప్పారు. 'ప్రాథమిక మానవహక్కుల పునరుద్ధరణ జరిగింది. మా ప్రజల తలల మీద వేలాడిన భయమనే ఖడ్గం తొలగిపోయింది' అని ఇందిర పాలన గురించి ప్రస్తావించారు. ఆ మాటలు వాస్తవమే కదా, ఆయన అట్లా మాట్లాడటాన్ని తప్పుబట్టగలమా? ఇక మన గౌరవ ప్రధానమంత్రి గారు, 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తనకంటె ముందున్న ప్రభుత్వాలను అగౌరవపరుస్తూ అమెరికాలో, కెనడాలో, జర్మనీలో మాట్లాడుతూనే వచ్చారు. పోయిన ప్రభుత్వాలు అంతా పాడుచేసిపోయాయి, మేం వచ్చి అంతా బాగుచేసుకోవలసి వస్తోంది– వంటి మాటలు ఆయన రకరకాల విదేశీ వేదికల మీద మాట్లాడారు. అప్పుడు కాంగ్రెస్ ఆ మాటలను తప్పు పట్టింది. ప్రధానిగా విదేశాలకు వెళ్లినప్పుడు దేశానికి ప్రాతినిధ్యం వహించాలి కానీ, పార్టీకి కాదు అంటూ వ్యాఖ్యలు చేసింది. అది కూడా సరైన స్పందన కాదు. విమర్శను ఎక్కడి నుంచైనా ఎదుర్కొనాలి. ఎక్కడైనా సమాధానం ఇవ్వాలి. దేశ సంస్కృతిని, సంప్రదాయాలనీ, చరిత్రని అగౌరవపరుస్తూ వ్యాఖ్యలు చేయకూడదు, తప్పు. రాజకీయ విమర్శలు అధికారంలో ఉన్నవారైనా, ప్రతిపక్షీయులైనా చేయడంలో తప్పులేదు. అందులో దేశభక్తి లోపమేమీ లేదు. ఇంతకీ రాహుల్ ఇంగ్లండ్‌లో ఏ వ్యాఖ్యలు చేశారు? భారత్‌లో స్వేచ్ఛలు ప్రమాదంలో ఉన్నాయన్నారు. పార్లమెంటులో మాట్లాడిన మాటలు కూడా మాయం అవుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యం పునాదుల మీద దాడి జరుగుతున్నదన్నారు. భారత రాజ్యాన్ని, చీకటి రాజ్యశక్తులైన సిబిఐ, ఈడీ వంటి ఏజెన్సీలు కబళిస్తున్నాయన్నారు. ఇవన్నీ ఆయన ఇంగ్లండ్‌లో అన్నారు. ఇవన్నీ బ్రిటిష్ ప్రజలకు స్వయంగా భారత ప్రభుత్వమే తెలియజెప్పింది కదా? బిబిసి మీద ఒక కేంద్ర ఏజెన్సీ సర్వే జరిపింది. దాని డాక్యుమెంటరీని ప్రభుత్వమే నిషేధించింది. ఈ ఎనిమిది తొమ్మిదేళ్ల కాలంలో గ్రీన్ పీస్, అమ్నెస్టీ ఇంటర్నేషనల్, ఆక్స్‌ఫామ్ వంటి సంస్థలు పనిచేసే పరిస్థితులు లేకుండా భారత ప్రభుత్వమే చేసింది. ఇక ప్రత్యేకంగా ఎవరైనా కలిగించగలిగే అప్రదిష్ఠ ఏముంది? 'ఇంటిలోన అరమరికలు ఉంటే ఇల్లెక్కి చాటాలా..' అని 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం సందర్భంలో డాక్టర్ సి.నారాయణరెడ్డి ఒక సినిమా పాటలో అన్నారు. ఆ పంక్తులు ఆనాడు సమైక్యతను కోరుకున్నవారికి గొప్పగా వినిపించాయి. ప్రత్యేక రాష్ట్రం కోరుకున్నవారికి తప్పుగా వినిపించాయి. కుటుంబం కానీ, కులం కానీ, గ్రామం కానీ, ప్రాంతం కానీ, రాష్ట్రం కానీ, దేశం కానీ, తమలోని అంతర్గత విభేదాలను అప్రధానం చేసుకుని, బయటివారికి ఐక్యంగా కనిపించాలన్నది ఒక సంప్రదాయ విలువ. భర్త ఎంతగా హింసించినా, పొరుగింటికి కూడా వినిపించకుండా రోదించాలని కుటుంబస్మృతి చెబుతుంది. కానీ, ఇప్పుడు, ఆధునిక జీవనం, ప్రజాస్వామిక భావాలు ఆ పరిధులను ప్రశ్నిస్తున్నాయి. నా పెళ్లాం, నేను కొట్టుకుంటాను, చంపుకుంటాను అనే వాదనను అంగీకరించడం లేదు.

# సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు వరమా ? శాపమా ?



సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం పారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970–77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. బ్యాటరీ తయారీలో కీలకమైన లిథియమ్ నిల్వలను జమ్మూకాశ్మీర్‌లో ఇటీవల కనుగొన్నట్లు కేంద్ర గనుల శాఖ ప్రకటించింది. 59 లక్షల మెట్రిక్ టన్నుల లిథియం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ అంచనా నిజమైతే ప్రపంచంలోనే అత్యధిక లిథియమ్ నిల్వలున్న దేశాల్లో భారతదేశం రెండో స్థానంలో ఉంటుంది. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్, ఏపీ, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార?ండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణల్లో 51 చోట్ల ఖనిజ నిల్వలను గుర్తించారు. వాటిలో 5 బంగారు గనులు సైతం ఉన్నాయి. అంతేకాకుండా పొటాష్, మాలిబ్డినం వంటి లోహాలను గుర్తించారు. అయితే ఇలాంటి సహజ, ఖనిజ నిక్షేపాలు ఆయా ప్రాంతాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు, భవిష్యత్తుకు వరమా? శాపమా? అనే చర్చ అవసరమవుతున్నది.

**పర్యావరణంపై తీవ్ర ప్రభావం**

లిథియమ్ అయినా ఇతర ఖనిజ నిక్షేపాలైనా వాటిని మైనింగ్ చేసి, వెలికి తీయాలంటే ప్రకృతి, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. నేల, నీరు, గాలి కలుషితమవుతాయి. ఉదాహరణకు ఒక టన్ను లిథియమ్‌ను ఉత్పత్తి చేయడానికి 2.2 మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుంది. పర్యావరణంపై పడే ప్రభావాన్ని పట్టించుకోకుండా లిథియమ్‌ను వెలికి తీయడానికి ప్రయత్నిస్తే 'జోషి మఠ్' లాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదముంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీల్లో లిథియమ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు ఎంతో మేర తగ్గించవచ్చని వాదించే వారూ ఉన్నారు. అయితే లిథియమ్ మైనింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కర్బన ఉద్గారాలను కూడా మనం తోసిపుచ్చలేం. లాభనష్టాలను బేరీజు వేసుకొని, అన్నింటిని సమతుల్యం చేసి ముందుకు సాగితేనే ఫలితముంటుంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో లిథియమ్ వెలికితీతపై ఇప్పటికే అర్జెంటీనా, బొలీవియా వంటి దేశాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి.

**దేశ ఆర్థిక వ్యవస్థపై..?**

కేంద్ర గనుల శాఖ అంచనా వేసినట్టు జమ్మూకాశ్మీర్‌లో 59 లక్షల టన్నుల లిథియమ్ నిల్వలు ఉండి, పర్యావరణంపై కనీస ప్రభావంతో వాటిని వెలికితీసినా.. అది దేశ ఆర్థిక వ్యవస్థకు, భౌగోళిక పరిస్థితులకు ఏ మేరకు లాభసాటిగా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. చమురు నిల్వలను కనుగొన్నప్పుడు గల్ఫ్ దేశాలు జాక్ పాట్ కొట్టినట్టే భారతదేశ పరిస్థితి ఉండబోతున్నదనే వాదనా ఉన్నది.

**చరిత్రను పరిశీలిస్తే...**

ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే వివిధ దేశాల్లో పెద్ద ఎత్తున సహజ నిక్షేపాలను కనుగొన్నప్పుడు ఆ దేశాలపై పడ్డ ప్రభావాన్ని చూస్తే అనేక ఆసక్తికర విషయాలను మనం గమనించవచ్చు. కొన్ని దేశాలు సానుకూల పరిస్థితులను సృష్టించుకొని అభివృద్ధి దిశలో పయనించగా, సరైన ప్రణాళికలు లేకుండా మరికొన్ని దేశాలు దీర్ఘకాలికంగా అనేక రంగాల్లో వెనకబాటుకు గురయ్యాయి. గతంలో గల్ఫ్ దేశాలతోపాటు నార్వే, ఆస్ట్రేలియా, రువాండా లాంటి దేశాల్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలను కనుగొన్నారు. వీటి వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అదే సమయంలో వీటికి భిన్నమైన ఉదాహరణలు సైతం మనకు కనిపిస్తాయి.


**'డచ్ డిసీజ్' ఒక ఉదాహరణ**

సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970–77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. అంతేకాకుండా 1908లో ఇరాన్‌లో ఆయిల్ నిల్వలను కనుగొన్నారు. అక్కడ ఇతర రంగాలు అభివృద్ధి చెందకపోవడం, అక్షరాస్యత అంతంతమాత్రంగానే ఉండడంతో పెట్టుబడులు, మానవ వనరులన్నీ 'ఆయిల్' రంగం వైపు మళ్లాయి. దీంతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం ఒకే వనరుపై ఆధారపడి నడపాల్సి వచ్చింది. దీంతో మిగిలిన రంగాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎన్నో సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలున్నా అవినీతి, సరైన ప్రణాళిక లేకపోవడంతో కాంగో, జింబాబ్వే లాంటి దేశాలు ఇప్పటికీ పేదరికంలోనే మగ్గుతున్నాయి.

**ఇతర దేశాలను పరిశీలిస్తే...**

గల్ఫ్ దేశాల కరెన్సీ పూర్తి స్థాయిలో పెట్రో ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నది. ఇతర ఎలాంటి వస్తువులను ఆ దేశాలు ఎగుమతి చేయవు. దీంతో 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులను అవి ఎదుర్కోలేదు. అదే సమయంలో ఆస్ట్రేలియా, నార్వే దేశాలను పరిశీలిస్తే ఖనిజ నిక్షేపాలతోపాటు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించాయి. విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులు రాకుండా తప్పించుకోగలిగాయి. అంతేకాకుండా సౌది, దుబాయి, యుఎఇ వంటి దేశాలు తమ ప్రాంతాలను టూరిస్ట్ హబ్ లుగా మార్చి తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా..పూర్తి స్థాయిలో వాటిపై ఆధారపడకపోవడమే మంచిది. ఆ నిక్షేపాల వద్ద ఒకరిద్దరు వ్యాపారులు మాత్రమే లాభపడేలా కాకుండా...సరైన ప్రణాళికలు రూపొందించి ప్రజలందరికీ లాభం జరిగేలా చర్యలు చేపట్టాలి. ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి లాభాలను విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో ఖర్చు చేయాలి. అంతేకాకుండా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను వైవిధ్యపర్చాలి. అవినీతికి ఆస్కారం ఇవ్వొద్దు. అప్పుడే అన్ని పరిస్థితులను ఎదుర్కొనేలా దేశ ఆర్థిక వ్యవస్థను తయారు చేయవచ్చు. లేకుంటే ఆ సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలే దేశానికి శాపంగా మారుతాయి.

# భూ మేతగాళ్లకు నేతల సాయం!



సయామీ కవలలు! అంటే శరీరాలు వేర్వేరు.. తలలు మాత్రం మాత్రం కలిసే ఉంటాయి. ఒకరిని విడిచి ఒకరు ఉండే పరిస్థితి ఉండదు. ప్రస్తుతం దీనిని సత్తుపల్లిలో అక్రమార్కులకు, ప్రజాప్రతినిధులకు అన్వయించాలేమో! ఎందుకంటే అంతలా కలిసిపోయారు మరి! ఒకరు నిబంధనలను అతిక్రమించి, భూములను ఆక్రమిస్తుంటే.. మరొకరేమో నిబంధనలకు వక్రభాష్యం చెబుతూ కాపాడుతున్నారు. చట్టం తన పనిని తాను చేసుకోనీయకుండా అడ్డుపడుతూ అడ్డగోలుగా వేనకేసుకుంటున్నారు. సత్తుపల్లిలో కొంత కాలంగా భూములకు సంబంధించి అనేక వివాదాల్లో కొందరు రాజకీయ నాయకులు అంతా తామయి మితి మీరిన జోక్యం చేసుకుంటున్నారు. సివిల్ పంచాయితీల్లో ఇటీవల కాలంలో రాజకీయ నాయకుల జోక్యం పెరిగిపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భూముల విలువలు గణనీయంగా పెరిగిపోవటంతో వివాదాలు కూడా అదే స్థాయిలో పెరుగుతూ వస్తున్నాయి. అస్సైన్‌మెంట్ భూములు పరాధీనం కావటం, అస్సైన్‌మెంట్ భూముల పక్కనే ఉన్న పట్టా నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేయించడం, భూమి లేకుండానే అక్రమ రిజిస్ట్రేషన్లు, బెదిరించి, నమ్మించి ఒకరి భూమి మరొకరి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించటం.. ఇలా చెప్పుకంటూ అక్రమా లకు అడ్డేలేదు. పైగా అక్రమార్కులు అధికార పార్టీ నాయకులతో అంట కాగుతున్నారనే ఆరోపణలున్నాయి. కీలక ప్రజాప్రతినిధులు వారికి వత్తాసు పలుకుతున్నట్టు సమాచారం.

**ఎన్నో సంఘటనలు..**

భూ అక్రమ రిజిస్ట్రేషన్లకు సంబంధించి కేసులు నమోదయినా సదరు వ్యక్తులపై చర్యలు తీసు కునే విషయంలో కూడా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారంటే దీని వెనుక రాజకీయ నాయకుల ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోందని సత్తుపల్లి మండలంలో పెద్ద చర్చకు దారితీస్తోంది. కొందరు ధరణి పోర్టల్‌లో లొసుగులను అడ్డు పెట్టుకొని భూమి లేకుండా పాస్ పుస్తకాలు కలిగి ఉన్న వారితో అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకొని వ్యవస్థల్లోని లోపాల ఆధారంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసినా అదికారులు కఠిన చర్యలు తీసుకోకపోవటానికి కారణం రాజకీ య నాయకుల అండదండలేనని ప్రచారం జరుగుతోంది. ఈ సంఘటనల్లో రాజకీయ నాయకుల కు కూడా అక్రమార్కుల నుంచి పెద్ద మొత్తంలో నజరానాలు అందినట్లు ప్రచారం జరుగుతోంది.

**పార్టీలు, వర్గాలకు అతీతంగా..**

వేర్వేరు పార్టీల్లో ఉన్న వారు, ఒకే పార్టీలో ఉండి వర్గాలుగా విడిపోయి కనిపించే నాయకులు భూ వివాదాలు, అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో అక్రమార్కులకు అండదండలు అందించే విష యంలో మాత్రం ఒక్కటి అవుతున్నారనే విమర్శలున్నాయి. దీనికి సంబంధించి సత్తుపల్లి మం డలం బేతుపల్లి రెవెన్యూలో ఇటీవల అక్రమాలకు పాల్పడిన వ్యక్తి ఒక నాయకుడికి ప్రధాన అనుచరుడిగా ఉన్నారు. కాని పోలీసు విచారణ సందర్భంగా మరో వర్గానికి చెందిన నాయకుడు పోలీస్టేషన్లో గంటల తరబడి ఉండి కేసు నమోదు చేయకుడా అడ్డుపడాలని చేసిన ప్రయత్నం విమర్శలకు దారితీసింది. ఈ సంఘటనను బట్టి అక్రమార్కులకు పార్టీలు, వర్గాలకు అతీతంగా మద్దతు ఇస్తున్నారనే ప్రచారం సాగుతోంది. భూ రిజిస్ట్రేషన్ సంఘటనలో నమ్మించి మోసగించిన కేసులో ఒక చిరుద్యోగిపై నమోదు అయిన కేసును నీరుగార్చేందుకు ఒక నాయకుడు తీవ్రంగా శ్రమిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. సత్తుపల్లి పట్టణంలో ఒక నాయకుడు ప్రతి చిన్న భూ వివాదంలో తలదూర్చి సెటిల్‌మెంట్ పేరుతో రూ.లక్షల్లో బాధితుల నుంచి రెండో వర్గానికి ఇప్పిస్తున్నారని ఈ రకంగా అనేక సెటిల్‌మెంట్లు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది. వేంసూరు మం డలంలో కూడా ఒక నాయకుడు భూ వివాదాల్లో తలదూరుస్తున్నారని మండలంలోని పలువురు గగ్గోలు పెడుతున్నారు. కోర్టు కేసుల విషయంలో కూడా సదరు నాయకుడు తలదూరుస్తున్నాడని బాదితులు ఆరోపిస్తున్నారు. అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని కూడా తిరిగి సమీక్షించే విధంగా అన పలుకుబడిని ప్రయోగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

# పెదకూరపాడు నియోజకవర్గంలో జోరుగా సాగుతున్న రేషన్ మాఫియా




పెదకూరపాడు, ప్రజా పాలన:పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం పెదకూరపాడు, అమరావతి, క్రోసూరు,అచ్చంపేట, బెల్లంకొండ మండలంలో స్థానిక నాయకుల అండదండలతో రేషన్ మాఫియా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. కొంత స్థానికంగా తీసుకున్న సమాచారం మేరకు పెదకూరపాడు నియోజకవర్గంలో అధికార పార్టీకి సంబంధించిన కొంతమంది తమకు సంబంధించిన కొంతమంది వ్యక్తులతో రేషన్ మాఫియా కొనసాగిస్తున్నారు. పెదకూరపాడు మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి స్థానిక నాయకుల అండతో క్రోసూరు కు చెందిన మరొక వ్యాపారి అండతోటి అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్నట్లుగా సమాచారం. ఇక అక్రమ వ్యాపారానికి సంబందించిన విషయంలో డీలర్స్ దగ్గర అలానే రేషన్ బియ్యం పంపిణీ చేసే వాహనాల దగ్గర నుండి సుమారు పది రూపాయల నుండి 13 రూపాయల వరకు కొనుగోలు చేస్తూ వాటిని రాత్రి వేళల్లో వారికి అనుకూలమైన మిల్లులో రీసైక్లింగ్ చేసి మరలా ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇక అమరావతి మండలంకు సంబంధించి లోకల్ గా ఉండే ఓ వ్యక్తి ఎక్కువగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ కోళ్ల ఫారాలకు తరలిస్తున్నట్లుగా మండల ప్రజలు చెప్పుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో అడక్కుండానే బియ్యాన్ని ఇచ్చే వాహనదారులు రేషన్ దారులకు బియ్యానికి బదులు డబ్బులు ఇస్తున్నారని కొంతమంది ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు కానీ పౌరసరఫరాల శాఖ అధికారులు కానీ రేషన్ బియ్యం మాఫియా పై చర్యలు తీసుకోవాలని ప్రజలకు రేషన్ బియ్యం అందేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# చిన్న తిరునాళ్ళ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సీపీ కాంతి రానా టాటా



పెనుగంచిప్రోలు మార్చ్ 9 ప్రజా పాలన ప్రతినిది శ్రీ ల క్ష్మి తిరుపతమ్మ తల్లి చిన్న తిరునాళ్ళ ఉత్సవాల సం దర్భంగా 9వ తేదిన ముఖ్య ఘట్టం అయిన పసుపు కుంకుమ కార్యక్రమంలో ఎక్కువ మంది భక్తులు వస్తారని ఎక్కడా ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా ఉండెందుకు ఏర్పాటు చేస్తున్న బంధో బస్త ఏర్పాట్లలలో లా అండ్ ఆర్డర్ బందోబస్త ఏ ర్పా ట్లను, ట్రాఫిక్ బందోబస్త ఏర్పాట్లను, పార్కింగ్ ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ కాంతిరానా టాటా స్వయం గా పరిశీలించి అధికారులకు, సిబ్బంది, మరియు టెం పుల్ నిర్వాహకులకు తగు సూచనలు మరియు సల హాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ. శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి చిన్న తిరునాళ్ళ ముఖ్య ఘట్టం పసుపు కుంకుమ కార్యక్రమంలో అని గండ్లపాడు నుండి అమ్మవారికి సుమారు 150 ప్రభల లో పసుపు కుంకుమ తీసుకువచ్చే కార్యక్రమం ఉ న్నదని, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని, ఎక్కడా ఎటువంటి అవంచనీయ జరు గకుండా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపా రు.ముఖ్య ప్రదేశాలలో సి.సి.కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, మూవింగ్ పార్టీలను ఏర్పాటు చేసి భక్తుల రద్దీ ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసు కోవడం జరుగుతుంది అని తెలియజేశారు. అనం తరం నగర పోలీస్ కమీషనర్ టెంపుల్ కి వచ్చే అన్ని రహదారులలో పర్యటించి పార్కింగ్ మరియు ట్రాఫిక్ ఎక్కడా అంతరాయం లేకుండా ఏర్పాటు చేయు బం దోబస్త విషయమై ట్రాఫిక్ డి.సి.పి. కె. శ్రీనివాసరావుకి తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డి ప్యూటి పోలీస్ కమీషనర్ శ్రీమతి డి.మేరీ ప్రశాంతి, ట్రాఫిక్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ శ్రీ కె. శ్రీనివాసరా వు, నందిగామ ఏ.సి.పి. శ్రీ నాగేశ్వర రెడ్డి, లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ అధికారులు మరియు సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి గెలిపించాలి



శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి గెలిపించాలంటూ ఎన్నికల ప్రచారం శ్రీకాళహస్తి పట్టణంలోని విశ్వ భారతి ,భాస్కర్ పేట ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఈ ఎన్నికల ప్రచారంలోకోలా ఆనంద్, పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులు రమేష్ బాబు గరికపాటి, శ్రీకాళహస్తి ఎన్నికల ఇన్చార్జి చిలక రంగయ్య మరియు కార్యకర్తలు అందరూ ఎన్నికల ప్రసారం ఘనంగా నిర్వహించడం జరిగింది.

# అవినీతి,అక్రమాలను,హత్య రాజకీయాలను ఉగాది రోజు త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో చర్చిద్దాం: డా.చదలవాడ అరవింద బాబు





పల్నాడు జిల్లా నరసరావుపేట మార్చి 9 (ప్రజాపాలన ప్రతినిధి): శవ రాజకీయాలతో అధికారంలోకి వచ్చిన నీచమైన చరిత్ర వైసీపీ నాయకులదని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ధ్వజమెత్తారు. నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో జరిగిన విలేకరుల సమావేశంలో డా.చదలవాడ అరవింద బాబు మీడియాతో మాట్లాడుతూ..... గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సవాల్ కి ప్రతి సవాల్ చేస్తున్నానని ,అక్రమాలు, హత్య రాజకీయాల పై ఉగాది రోజున కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో చర్చించడానికి మేము సిద్ధమన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఏ అంశం పైన సవాల్ చేశారో ఆయన ప్రెస్ మీట్ చూస్తే ఆయనకే అర్థమవదని ఎద్దేవ చేశారు.అక్రమ కేసులు,రౌడీ షీట్లతో తెలుగుదేశం పార్టీ నాయకులు భయపడరని జెండా పట్టుకుని ధైర్యంగా వైసీపీ అవినీతి అక్రమాలు,హత్య రాజకీయాల పై పోరాడుతామన్నారు .ఉప్పలపాడు రోడ్డులోని సాయి బాలాజీ లేఅవుట్లో 200 ఎకరాల్లో 26 ఎకరాల అసైన్ భూమి ఉందని అసైన్డ్ భూమిని అధికారాన్ని అడ్డుపెట్టుకొని అమ్ముకున్నారని ఆ భారం ప్లాట్లు కొనుగోలు చేసిన సామాన్యుల పై పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాకానిలో ఆరు ఎకరాల అసైన్ భూమిలో ఒకటిన్నర ఎకరా వైసీపీ నేత కబ్జా చేసి రైస్ మిల్ కట్టుకున్న మాట వాస్తవం కాదని ప్రశ్నించారు. ఇసుక,మట్టి,గంజాయి,గుట్కా, మద్యం,అక్రమ రేషన్ మాఫియాతో ప్రజాధనాన్ని దోచుకుంటున్నారన్నారు. మున్సిపాలిటీలో నిధుల వినియోగం పై రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ వేసినా నిధుల వినియోగం గురించి చెప్పడం లేదని,కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని మున్సిపాలిటీ నిధులను దోచుకుంటున్నారన్నది వాస్తవమని తెలిపారు. ఎమ్మెల్యే అవినీతి చిట్టా చెప్పుకుంటూ పోతే చీమల పుట్టలా తవ్వే కొద్ది బయటకొస్తుందని అన్నారు.కరోనా సమయంలో ఆక్సిజన్ సిలిండర్లు బ్లాక్ లో అమ్ముకున్నారని, 3000 రూపాయల రేమిడ్సివర్ ఇంజక్షన్లు 60 వేలకు అమ్ముకున్నారని,కేంద్రం రెండు దఫాలుగా 20 కోట్లు కరోనాను ఎదుర్కోవడానికి నిధులు మంజూరు చేస్తే ఖర్చు పెట్టకుండా దోచుకున్నారన్నారు.కరోనా సమయంలో కోట్ల రూపాయలు అవినీతి చేశారన్నారు.నా సొంత ఖర్చులతో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నం పెడుతుంటే పెట్టకుండా అడ్డుకొని పేదల కడుపు కాల్చారని ఆవేదన వ్యక్తం చేశారు.నరసరావుపేటకు కాసు ఐదు సార్లు,కోడెల ఐదు సార్లు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారని వాళ్ళు ఎప్పుడూ...అవినీతి చేయలేదని అందుకే ప్రజలు ఇప్పటికీ వారిని గౌరవిస్తున్నారన్నారు. ములకలూరు మసీదు భూముల్లో,కోటప్పకొండలో అక్రమంగా మట్టిని తవ్వి మట్టి తరలింపుకు రహదారి నిర్మిస్తున్నారని, నియోజకవర్గంలో మాత్రం ఒక రోడ్డు కూడా వేయలేదని దోచుకోవడం మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల మీద లేదని డా.చదలవాడ మండిపడ్డారు. బాల కోటి రెడ్డి హత్య,ఇబ్రహీం హత్యలలో వైసీపీ నాయకుల హస్తం ఉందని,హత్యల పై మా దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. ప్రశాంతమైన పల్నాడు పల్లెల్లో హత్య రాజకీయాలతో,గన్ కల్చర్ తో ప్రజలను వైసీపీ నాయకులు ఇబ్బంది పెడుతున్నారన్నారు.వైసీపీ నాయకుల అవినీతి అక్రమాలు ప్రశ్నిస్తున్నందుకు ప్రతిపక్ష నాయకుల పై దాడి చేస్తున్నారన్నారు.నరసరావుపేట పట్టణంలో నాలుగు,ఐదో వార్డులలో ఇదేం కర్మ ప్రోగ్రాంకి వెళ్లిన మా పై వైసీపీ గుండాలు కోడిగుడ్లతో దాడి చేయడం వైసీపీ గుండా సంస్కృతికి నిదర్శనమన్నారు.వైసీపీ నాయకులు తరలిస్తున్న 2000 క్వింటాల అక్రమ రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులకు పట్టించమన్నారు.అక్రమ రేషన్ బియ్యం తరలించిన వారి పై విజిలెన్స్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలన్నారు.మీ అవినీతి అక్రమాల పై చర్చించడానికి నేను సిద్ధం మీరు వైసీపీ రౌడీలను తెచ్చుకుంటారో,పులివెందుల గుండాలు తెచ్చుకుంటారో తెచ్చుకోండని...నేను టీడీపీ నాయకులతో,ప్రజా సంఘాలతో, ప్రజలతో,ఎమ్మెల్యే అవినీతికి సంబంధించిన ఆధారాలతో వస్తామని మీడియా,జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ సమక్షంలో మీ అవినీతి అక్రమాల పై చర్చిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో కొల్లి బ్రహ్మయ్య,పులిమి రామిరెడ్డి,కడియం కోటి సుబ్బారావు,చింతిరాల బాలు, సంజీవరావు,మడకా ప్రసాదు పాల్గొన్నారు.

# అక్షయ్ రామ్ వైద్యం కోసం మాజీ జెడ్పిటిసి బోసుబాబు కు పలు సంఘాలు ఆర్థిక సాయం




గోకవరం ప్రజాపాలన మార్చ్ 9మండల కేంద్రమైన గోకవరం గ్రామానికి చెందిన పొట్నూరి సతీష దంపతుల (రెండున్నర సంవత్సరాలు) అక్షయ్ రామ్ కి అంతుచిక్కని రోగం.బోన్ మారో ట్రాన్సిషేషన్ చెయ్యాలని వైద్యులు తెలపడంతో ప్రస్తుతం ఆ చిన్నారిని కుటుంబ సభ్యులు తమిళనాడు చెన్నై పరిధిలో ఉన్న వేలూరు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తూన్నారు. బాబు కు సుమారు 30 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో ప్రస్తుతం ఆ కుటుంబం కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు. రేక్క ఆడితే గాని డొక్కా ఆడని ఆ నిరుపేద కుటుంబం బాబు కువైద్యం చేయించే ఆర్థిక స్థోమత లేక చిన్నారి ప్రాణాదానం కోసం పలు సంఘాలు ఆర్యవైశ్య మహిళా మండలి సంఘాలు 50 వేల. అందజేశారు పేదల సంఘం అధ్యక్షులు వరసాల ప్రసాద్ 35 వేలు మాజీ జడ్పిటిసి బోసు బాబు అందజేశారు 93. 94 టెన్త్ బ్యాచ్ కరాసు.శివరామకృష్ణ ఫ్రెండ్ సర్కిల్ 12 వేలు అక్షయ్ రామ్ కుటుంబ సభ్యులకు అందజేశారు గురువారం శుక్రవారం శనివారం సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని చూసి తలించిపోయి నా తుమ్మలపల్లి వీరబాబు ఫ్రెండ్స్ సర్కిల్ గోకవరం షాపులు వద్ద జోలు పట్టి వచ్చిన సొమ్ము 23400 మాజీ జెడ్పిటిసి బోసుబాబు కు అందజేశారు పలు సంఘాలు పలు ఫ్రెండ్ సర్కిల్. పొట్నూరి అక్షయ్ రామ్ అభం శుభం తెలియన చిన్నారి ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ స్పందించి తమకు తోచిన సాయం అందజేయాలని మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు కోరుతున్నారు. దాతల నుండి సుమారు 10 లక్షల రూపాయల వరకు వెళ్లాయని బోసు బాబు తెలిపారు. పేదల సంఘం పలు సేవా కార్యక్రమం చేస్తూ ప్రజల్లో నిత్యం వెళుతుందని అదేవిధంగా పొట్నూరి అక్షయ్ రామ్ కొన్ని సంఘాల ద్వారా దాతలు ముందుకు వచ్చి వాళ్లకు తోసిన సహాయం అందించి అక్షయ్ రామ్ క్షేమంగా వైద్యానంతరం స్వగృహానికి తిరిగి రావాలని పలు సంఘాలు పూజలు నిర్వహిస్తున్నారని మాజీ జెడ్పిటిసి పాలూర్ బోసు బాబు తెలిపారు.

# సుష్మ స్వరాజ్ అవార్డు అందుకున్న రోడ్డు సేఫ్టీ యన్ జి ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 9 (ప్రజాపాలన ప్రతినిధి)దేశవ్యాప్తముగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి పేరుతో మహిళలకు వారు స్వచ్ఛందంగా సమాజం లో చేసిన సేవను గురించి ఇచ్చే "సుష్మ స్వరాజ్ అవార్డు "ను బిజెపి నరసరావుపేట అసెంబ్లీ ఇంచార్జి రంగిశెట్టి రామకృష్ణ రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ కి (యన్. జి. ఓ కేటగిరి )శాలువా తో సత్కారం చేసి మెమెంటో అందజేశారు. ఈసందర్భముగా రంగిశెట్టి మాట్లాడుతూ ఒక మహిళ "రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం చేయడం కోసమే" "రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ "సంస్థ రెండు వేల పద్నాలు గులో స్థాపించి భారత ప్రధాని నరేద్ర మోదీ ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకం స్వచభారత్, డిజిటల్ ఇండియా, బేటీ బచావో బేటీ పడావో, స్కిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, యమ్. యస్. యమ్ ఈ తదితర పథకాలపై స్వచ్ఛందంగా కరపత్రాలు ముదరించి ప్రజలకు పంపిణి చేయటమే కాకుండా ఆడియో ప్రచారం రథం ఏర్పాటు చేసి విస్తృతముగా కేంద్రం ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేస్తున్నందుకు బిజెపి అత్యంత ప్రతిష్టత్మా కముగా భావించే "సుష్మ స్వరాజ్ అవార్డు"ఆర్. కె. దుర్గ పద్మ నిర్వహించే రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ కి అందజేశాము అని పేర్కొన్నారు.ఈ సందర్బంగా సుష్మ స్వరాజ్ అవార్డు గ్రహీత పద్మజ మాట్లాడుతూ మా యన్. జి.ఓ. భారత ప్రధాని నరేంద్ర మోదీ గారు ప్రజలకోసమే ప్రవేశపెట్టిన పథకాలు తెలుగు ప్రజల్లోకి తీసుకుపోవడం ముఖ్య ఉద్దేశ్యంఅని మరీ ముఖ్యముగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరి అత్యంత వేగం గా జాతీయ రహదారులు నిర్మాణం జరుగుతున్న తరుణం లో "రోడ్డు ప్రమాదాల నివారణకు"వారు సూచి0చే ప్రతి ఒక్క అంశాన్ని తెలుగు లో కరపత్రం ముద్రి0చి పంపిణి చేయడం జరుగుతుంది అని ముఖ్యంగా "గుడ్ సమారిటెన్ "పై కేంద్రం ప్రవేశపెట్టిన పథకం రోడ్డు ప్రమాదా ల్లో గాయపడిన వారికి సహాయం చేయండి ఐదువేల రూపాయలు నగదు బహుమతి పొందండి అని ప్రచారం చేస్తున్నాము అని పేర్కొన్నారు. మా యన్. జి. ఓ మినిస్ట్రీ అఫ్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ మరియు హైవే వారికి నిరంతరం సూచనలు సలహా లు మెయిల్ చేయడం జరుగుతుంది అని మేము ఇచ్చిన సూచన ప్రకారమే రవాణా శాఖ లో ట్రాన్స్పోర్ట్ వెహికల్ డ్రైవర్ల కి సంబందించిన చదువు పదవ తరగతి నిబంధన తీసివేశారు అని, మేము ఇచ్చిన సూచనమేరకే "సుప్రీం కోర్టు రోడ్డు సేఫ్టీ కమిటీ జిల్లా రహదారి భద్రత కమిటీ లో కన్వీనర్ గా రోడ్లు భావనాల శాఖా జిల్లా అధికారి ని నియమించింది అని, రాబోయే రోజుల్లో కేంద్రం అన్ని శాఖల్లో కాగితం రహిత లావాదేవీలు జరపాలి అని ముఖ్యముగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ లో భాగంగా యన్. జి. ఓ లని ప్రోత్సహించిన ప్రభుత్వం పై ఆర్థిక భారం ఉండదు అని సూచించాము అని పేర్కొన్నారు.

# ఏ.ఎమ్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 9 (ప్రజాపాలన ప్రతినిధి): స్థానిక ఏ.ఎమ్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, పెట్లూరి వారి పాలెం నందు, నేడు బోస్టన్ ఐటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో, ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. జయ కృష్ణ తెలియజేశారు. ఈ ప్రాంగణ ఎంపికలకు ఏ.ఎమ్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, జేఎన్టీయూ నరసరావుపేట యూనివర్సిటీ విద్యార్థులు, జేఎన్టీయూ అనంతపూర్ యూనివర్సిటీ విద్యార్థులు మరియు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యార్థులు మొత్తం 408 మంది హాజరయ్యారు.ఈ ప్రాంగణ ఎంపికలలో కంపెనీ ప్రతినిధి హెచ్ఆర్ కిరణ్ ముందుగా వ్రాత పరీక్ష నిర్వహించి అర్హత సాధించిన వారికి తదుపరి సాంకేతిక పరీక్ష మరియు చివరగా హెచ్ఆర్ రౌండ్ నిర్వహించి 82 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఉద్యోగాలకు ఎంపిక అయిన అభ్యర్థులకు శిక్షణా కాలంలో 9 లక్షల వార్షిక వేతనము మరియు శిక్షణానంతరము 10.5 లక్షల వార్షిక వేతనాన్ని అందించనున్నట్లు, కంపెనీ ప్రతినిధి హెచ్ఆర్ కిరణ్ ఈ సందర్భంగా తెలియజేశారు.ఉద్యోగాలకు అర్హత సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఏ.ఎమ్ రెడ్డి విద్యాసంస్థల సెక్రటరీ శ్రీమతి అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి అభినందించారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రాంగణ ఎంపికలు మరెన్నో తమ కళాశాలలో జరగనున్నట్లు తెలియజేసి విద్యార్థులందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. జయ కృష్ణ , వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



రేణిగుంట ప్రజాపాలన ప్రతినిధి: రేణిగుంట మండలంలోని రేణిగుంటలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బియ్యపు పవిత్ర రెడ్డి కూడా పాల్గొన్నారు. ఇటీవల కాలంలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవమైన సిపాయి సుబ్రమణ్యం, ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రేణిగుంటలో నీటి కొరత లేకుండా తెలుగు గంగా రెండవ పైప్ లైన్ 12 కోట్లు వ్యయంతో నీటి నీటి సరఫరా కొరత లేకుండాచేయడం జరిగింది .రాని గుంట అభివృద్ధి పరచడానికి తుడ అధికారులతో మాట్లాడి మూడు కోట్లు రాణి గుంట సుందరీకరణకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. తూర్పు రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డిని భారీ విజయంతో పట్టభద్రులందరూ గెలిపించి, ఆహ్వానిస్తారని మరియు మార్చి 18వ తేదీ "మా నమ్మకం నువ్వే జగన్" అనే కార్యక్రమాన్ని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ఈ కార్యక్రమాన్ని పట్టుదలతో జయప్రదం చేయగలరని ఎన్నికల ప్రచారం సందర్భంగా తెలియజేశారు.

## వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా స్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ప్రత్యేక కార్యక్రమాలు




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: మూత్రపిండాలకు సంబంధించిన సమస్యల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలని, నిశబ్దంగా ప్రాణాలను హరించే కిడ్నీ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించడం ఏమాత్రం తగదని ప్రముఖ నెఫ్రాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్ నిపుణులు డాక్టర్ అన్వేష్ అన్నారు. గురువారం వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా సత్యనారాయణపురంలోని స్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. మూత్రపిండాలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు, కిడ్నీల సంరక్షణ, కిడ్నీ వ్యాధులకు చికిత్సల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో 10 శాతం మంది, 65 ఏళ్ల వయసు పైబడిన వారిలో సగం మంది కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. సైలెంట్ కిల్లర్లుగా పేర్కొనదగిన కిడ్నీ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూ, కిడ్నీ సమస్యల బారినపడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ అన్వేష్ సూచించారు. అనంతరం, స్వర హాస్పిటల్ సీఈవో డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ, కిడ్నీ వ్యాధులకు సంబంధించిన అత్యాధునిక చికిత్సలు తమ హాస్పిటల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఆధునిక సాంకేతికతో కూడిన డయాలసిస్ యూనిట్లు, అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దబడిన కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్ విభాగం ద్వారా రోగులకు మెరుగైన సేవలను అందిస్తున్నట్లు డాక్టర్ వెంకట్ తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా.. మహిళా దినోత్సవం, కిడ్నీ డేలను పురస్కరించుకుని పలువురిని హాస్పిటల్ నిర్వాహకులు సత్కరించారు. కిడ్నీ దానమిచ్చిన మహిళలను, దీర్ఘకాలికంగా డయాలసిస్ చేయించుకుంటూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్న పేషేంట్లను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజిస్ట్ డాక్టర్ రవిచందర్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగబద్ధమైన చట్టాల ద్వారా మహిళలు సంపూర్ణ రక్షణ,న్యాయాన్ని పొందవచ్చు: ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎం శోభారాణి



పెనుగంచిప్రోలు మార్చ్ 9 ప్రజా పాలన ప్రతినిధి:అం తర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో మేజర్ గ్రామపంచా య తీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి అధ్యక్షతన బు ధ వారం ఏర్పాటుచేసిన సభలో జూనియర్ సివిల్ జడ్జి ఎం శోభారాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన చ ట్టాల ద్వారా మహిళలు సంపూర్ణమైన న్యాయాన్ని ర క్షణను పొందవచ్చునని అన్నారు.మహిళలకు 125 సి ఆర్ పి సి ప్రకారం మనోభృతి పొందే హక్కు కూడా ఉందన్నారు. తమ తల్లిదండ్రుల ద్వారా ఆస్తులను పొందవచ్చని అన్నారు. మైనర్ బాలికలను వేధిస్తే ఫో క్సో చట్టం ద్వారా 10 సంవత్సరాలు జైలు శిక్ష వి ధించవచ్చు అని తెలిపారు. గృహహింస చట్టం కింద మహిళలను వేధించే వారికి కఠినంగా శిక్షించే అవకా శం ఉందని తెలిపారు. చట్టాలను మహిళలు ఉప యోగించుకునేందుకు చట్టాలపై అవగాహన అవసర మని అన్నారు. కానీ నేడు చట్టాలను తెలుసుకోవడం లో కొంత అలసత్వం వహిస్తున్నారని, కానీ వాటిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉంటే న్యాయం ఏ విధం గా పొందాలో అర్థంఅవుతుందనిఅన్నారు.అనంతరం గ్రామపంచాయతీ వారు నిర్వహించినటువంటి వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆమె బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, మండల సమైక్య అధ్యక్షురాలు కాకాని పద్మ న్యాయమూర్తి ఎం శోభారాణిని ఘనంగా సత్కరించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థులు మర్రి రాజశేఖర్ , చంద్రగిరి ఏసురత్నంని కలిసి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా నరసరావుపేట మార్చి 9 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎమ్మెల్యేల కోటాలో శాసనమండలికి వైఎస్సార్సీపీ తరపున పోటీ చేస్తున్న ఏడుగురు అభ్యర్థులకు బి-ఫారంలు అందజేసిన ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ .సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసి బి-ఫారంలు అందుకున్న ఏడుగురు ఎమ్మెల్సీ అభ్యర్ధులు మర్రి రాజశేఖర్, వివి సూర్యనారాయణ రాజు పెన్మత్స, పోతుల సునీత, కోలా గురువులు, బొమ్మి ఇజ్రాయెల్, జయమంగళ వెంకటరమణ, చంద్రగిరి ఏసురత్నం. .అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , లావు కృష్ణ దేవరాయలు మరియు రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి , ఆళ్ల అయోధ్య రామిరెడ్డి , మద్దాల గిరి , నంబూరి శంకర్ రావు , ఉండవల్లి శ్రీదేవి మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు , బ్రహ్మానంద రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## కనుమూరి రాజ్యలక్ష్మి కి మహిళా చైతన్య మహెూన్నత వాణి " లక్ష్మి " బిరుదు ప్రధానం




పల్నాడు జిల్లా . నరసరావుపేట. మార్చి 9 (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేటలోని ఎన్జీవో కాలనీలో గల టైనీ టా ట్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా బుధవారం సాయంత్రం నిర్వహించారు. ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది. సమాజానికి మిక్కిలి సేవా కార్యక్రమాలు చేయటంలో టైనీ టా ట్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అభినందనలు తెలుపుతూ మహిళా శక్తికి పురస్కారం అందించడ సంతోషకరం. 2023 వ సంవత్సరంలో మహిళా దినోత్సవ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభవంతురాలిగా స్కూల్లో ప్రధాన ఉపాధ్యాయురాలిగా వివిధ విద్యాసంస్థలలో అధ్యాపకురాలిగా అపార అనుభవం కలిగిన టిడిపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి శ్రీమతి కనుమూరి రాజ్యలక్ష్మి (కనుమూరి రమేష్ ఎక్స్ ఎంపీటీసీ ) ఉత్తమ మహిళా శక్తి పురస్కారం ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. పాఠశాల యాజమాన్యం పోపూరి శ్రీనివాసరావు, పోపూరి కోటేశ్వరమ్మ , కరణం కొండలరావు , శ్రీమతి శివ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా చైతన్య మహెూన్నత "వాణి లక్ష్మి " అని బిరుదును ప్రధానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎలపర్తి శ్రీనివాసరావు స్కూల్ సిబ్బంది వివిధ రంగాలలో ముఖ్యమైన నాయకులు పాల్గొని శ్రీమతి కనుమూరి రాజ్యలక్ష్మి కి ఘనంగా సత్కరించి అభినందించడ జరిగింది..

## పోలీసులు వైసీపీ నాయకులు ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తున్నారు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 9 (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట మండలం కేసనపల్లి గ్రామంలో కోటప్పకొండ తిరుణాల సందర్భంగా టీడీపీ సానుభూతిపరులు ఏర్పాటు చేసిన ప్రభల పై వైసీపీ గుండాలు దాడి చేసి గాయపరిచారు. దాడి చేసిన వైసీపీ గుండాలను వదిలివేసి ఎమ్మెల్యే ప్రోత్సాహంతో పోలీసులు గాయపడిన టీడీపీ కార్యకర్తల పై ఎస్సీ,ఎస్టీ కేసులు పెట్టి రిమాండ్ పంపించారు. రిమాండ్ లో ఉన్న టీడీపీ కార్యకర్తల కుటుంబాలను కేసనపల్లి గ్రామంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా డా. చదలవాడ మాట్లాడుతూ...తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి టీడీపీ నాయకులు,కార్యకర్తల పై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. ఓటమి భయంతో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హత్యలు చేయిస్తూ,అక్రమ కేసులు పెట్టిస్తూ పొలిటికల్ టెర్రరిజను పెంచి పోషిస్తున్నారన్నారు. పోలీసులు టీడీపీ కార్యకర్తలను హింసిస్తూ ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తున్నారన్నారు. టీడీపీ కార్యకర్తల పై పెట్టిన అక్రమ కేసులను ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడి ఎత్తివేపిస్తానని కుటుంబ సభ్యులకి హామీ ఇచ్చారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే గోపిరెడ్డిశ్రీనివాస్ రెడ్డిని ప్రజలు ఓడిస్తారన్నారు. ఓడిపోయిన తర్వాత శ్రీనివాస్ రెడ్డి,వైసీపీ నాయకులు ఇతర రాష్ట్రాలకు పారిపోతారని,ఇక్కడే ఉద్యోగాలు చేసుకోవాల్సిన పోలీసులు దాని గమనించి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడియం కోటి సుబ్బారావు,పాలగని మల్లికార్జునరావు,సికినం అమర్నాధ్,ముచ్చు వీరయ్య,లాయర్ గుండాల సురేష్ తదితరులు పాల్గొన్నారు. బి

## గొప్ప మనసున్న నాయకుడు వైఎస్ జగన్: మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : దేశంలోనే గొప్ప మనసున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గురువారం 64 వ డివిజన్ 285 వ వార్డు సచివాలయ పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మతో కలిసి ఆయన హాజరయ్యారు. రాజీవ్ నగర్ కట్ట వెంబడి విస్తృతంగా పర్యటించి.. 186 గడపలను సందర్శించారు. ప్రతిఒక్కరినీ పేరుపేరున ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంతకం చేసిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై మల్లాది విష్ణు ఆరా తీశారు. ఖాళీ స్థలాలలో పందులు, పాములు చేరకుండా.. పిచ్చి మొక్కలను తొలగించాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. వీఎంసీ ఖాళీ స్థలాలను ఫెన్సింగ్ తో పరిరక్షించి పార్కులుగా మార్చేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎల్ అండ్ టీ అసంపూర్తిగా వదిలేసిన రాజీవ్ నగర్ కట్ట ప్రధాన కాల్వ పనులను వేసవి ముగిసేనాటికి పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. నాగమణి మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వంలో పింఛన్ల కోసం వృద్ధులు క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించాల్సిన వెతలు తప్పాయన్నారు. మరో లబ్ధిదారు పసుపులేటి శాంతకుమారి మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్యశ్రీతో తమ కుటుంబానికి ఆరోగ్య భరోసా లభించిందన్నారు. ఇంటి స్థలం వచ్చిందని.. అలాగే ప్రభుత్వ సాయంతో హెూటల్ ను ప్రారంభించి రాణిస్తున్నట్లు పేర్కొన్నారు. చంద్రబాబుకు సొంత అజెండా, మేనిఫెస్టో అంటూ లేదని మల్లాది విష్ణు విమర్శించారు. 2014 మేనిఫెస్టోను మాయం చేసి.. మరలా అధికారం కోసం 2019 లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ కొట్టిన చరిత్ర చంద్రబాబుది అని ఆరోపించారు. కనుకనే ఆ ఎన్నికలలో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని మల్లాది విష్ణు అన్నారు. కార్యక్రమంలో నాయకులు యరగొర్ల శ్రీరాములు, ఎస్.కె.ఇస్మాయిల్, జిల్లెల్ల శివ, మేడా రమేష్, పందిరి వాసు, తాండవ కోటి, వెంకటేశ్వరమ్మ, వడ్డేపల్లి సామ్రాజ్యం, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫెర్టి కేర్ ఐవీఎఫ్ సెంటర్ ప్రారంభం



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: సంతాన సాఫల్య చికిత్సలతో ప్రఖ్యాతిగాంచిన ఫెర్టి కేర్ ఐవీఎఫ్ సెంటర్ సేవలను విజయవాడకు విస్తరించారు. నగరంలోని మొగల్రాజపురం జమ్మిచెట్టు సెంటరులో ఫెర్టి కేర్ ఐవీఎఫ్ సెంటర్ ను గురువారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ మంజుల అనగాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డాక్టర్ మంజుల మాట్లాడుతూ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యాధునిక చికిత్సలతో సంతాన లేమి సమస్యను చక్కగా పరిష్కరించవచ్చని తెలిపారు. సంతానం భాగ్యం కోసం ఎదురుచూస్తున్న దంపతులకు ఫెర్టి కేర్ అద్భుత అవకాశమని అన్నారు. అనంతరం ఫెర్టి కేర్ మెడికల్ డైరెక్టర్లు డాక్టర్ ఉజ్వల్ జాస్తి, డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ, ఒంగోలులో 2021లో ఫెర్టి కేర్ ఐవీఎఫ్ సెంటరును ప్రారంభించామని, తమ రెండేళ్ల విజయ ప్రస్థానంలో 70 శాతం సక్సెస్ రేటుతో 500కి పైగా ఐవీఎఫ్ సైకిల్స్ ను పూర్తిచేశామని వివరించారు. నగరంలో నూతనంగా ప్రారంభించిన ఫెర్టి కేర్ ఐవీఎఫ్ సెంటర్ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన సంతాన సాఫల్య చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఫెర్టి కేర్ లోని అత్యంత అనుభజ్ఞులైన నిపుణుల నేతృత్వంలో, ఇన్ఫెర్టిలిటీ ఎవల్యూషన్, ఫెర్టిలిటీ కౌన్సిలింగ్, ఒవులేషన్ ఇండక్షన్, ఐయుఐ, ఐవీఎఫ్, ఐసీఎస్ఐ, డోనర్ ట్రీట్మెంట్స్, సరోగసీ, ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్, లేజర్ అసిస్టెడ్ హ్యాచింగ్, బ్లాస్టోసిస్ కల్చర్, ఈఆర్ఏ, పీజీఎస్-పీజీడీ, ఎండోస్కోపీ, హిస్టెరోస్కోపీ, లాపరోస్కోపీ, సెమెన్ ఎనాలిసిస్, డీఎన్ఏ ఫ్రాగ్మెంటేషన్ ఇండెక్స్, టీఈఎస్ఏ/టీఈఎస్ఈ, డాప్లర్ ఫేర్ వెరికోసిల్, ఎండోక్రైన్ టెస్టులు తదితర అత్యాధునిక లభిస్తాయని డాక్టర్ ఉజ్వల్, డాక్టర్ శ్రావణి అన్నారు. కార్యక్రమంలో ఆలిండియా ప్రయివేట్ మెడికల్ కాలేజ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గన్ని భాస్కరరావు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. సుహాసిని, విజయవాడ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ సుశీల పిన్నమనేని, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.ఎ. రెహ్మాన్, ఫెర్టి కేర్ విజయవాడ సెంటర్ క్లినికల్ హెడ్ డాక్టర్ జె. ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ బీమా అందజేసిన సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు



జగ్గయ్యపేట మార్చ్ 9 ప్రజా పాలన ప్రతినిధి పెనుగం చిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామానికి చెందిన కు మ్మరి వెంకటేష్ ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ సందర్భంగా వైయస్సార్ బీమా కింద మంజూరైన 5 లక్షల రూపాయలను గురువారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయంలోజగ్గ య్య పేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు వా రి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మృతుని భార్య సునీత మాట్లాడుతూ నా భర్త అ యినా కుమ్మరి వెంకటేష్ కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్ర మాదంలో మరణించడం జరిగిందని,దీనికి సంబంధిం చి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందజే యాలని కోరుతూ ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సా మినేని ఉ దయభానుని సంప్రదించి నా పరిస్థితిని వి న్నవించడం జరిగిందని తెలిపారు,స్పందించిన ఉద యభాను మృతునికి ఇద్దరు చిన్నపిల్లలు ఉండి పరి స్థితి దయనింగా ఉండడంతో సీఎంఓ అధికారులతో మాట్లాడి 5 లక్షల రూపాయలు మంజూరు చేయిం చారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపు రం రాఘవేంద్ర,గ్రామ సర్పంచ్ జ్యోతి బ్రహ్మం,సొసైటీ అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు,ఎంపీటీసీ దోసపా టి దానయ్య, పట్టణ కౌన్సిలర్లు తన్నీరు నాగేంద్ర,కాశీ కిషోర్,తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కొండమోడు ప్రాంతంలో నలుగురు చేతుల్లో సున్నపు మైనింగ్ జరుగుతున్నా అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు

రాజుపాలెంమండలం ప్రజాపాలన: ప్రభుత్వ ఖజానాకు గండికొడుతూ అధికార పార్టీ నేతలు జేబులు నింపుకుంటున్న మనకేమైందిలే అని మిన్న కుండి పోయారు,విచ్చలవిడిగా మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్న తెలియనట్లే వ్యవహరించడంతో అక్రమ సున్నా మైనింగ్ మూడు పూవులు ఆరు కాయలుగా రాజ్యమేలుతుంది. కొండమోడు, కోనంకి పరిధిలో మైనింగ్ జరుగుతున్నా,సాధారణ ప్రజలకు తెలిసింది అధికారులకు తెలియటం లేదా అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొండమోడులోని మైనింగ్ ప్రాంతం నుంచి మిల్లులకు వెళ్లే మాయదారులు ఎన్నెన్నో ఉన్నాయి. ఈ మార్గాల్లోనే మైనింగ్ నిర్వాహకులు తమ వాహనాలను తరలిస్తున్నారు. చేతిలో ఉన్న ఒక బిల్లుతో.. ఉదయం నుంచి సాయంత్రం వరకు యథేచ్ఛగా టన్నుల కొద్దీ సున్నపురాళ్లను, ముగ్గురాళ్లను తరలిస్తున్నా అడిగేవారెవరూ లేరు. మాయదారి మార్గాలన్నీ మూసివేసి నిఘా పెట్టాల్సిన అధికారులు నిద్రమత్తులో ఉన్నారు. కొండమోడు లో నలుగురు చేతుల్లోనే మైనింగ్ జరుగుతున్న మైనింగ్ శాఖకు చీమకుట్టినట్టైనా లేదని , వేలకు వేలు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ఆ నలుగురు చెప్పిందే విధంగా మైనింగ్ జరుగుతుందని కొండమూడు ప్రజల ఆరోపిస్తున్నారు, ఎవరైనా మైనింగ్ దగ్గరికి వెళ్లి ఫోటోలు తీసిన వార్త రాసిన బెదిరింపులతో భయపెడుతు అక్రమ కేసులు పెడతామని బెదిరిస్తున్నారు.

## సాంబయ్య మృతదేహానికి నివాళులర్పించిన మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి

కారంపూడి...మార్చ్09...ప్రజాపాలన... ప్రతినిధి. :మండలం లోని



ఒప్పిచర్ల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బోల్నేడి సాంబయ్య మృతదేహానికి నివాళు లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శిం చిన టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మా నందరెడ్డి ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మనంద రెడ్డి

కారంపూడి...మార్చ్09...ప్రజాపాలన... ప్రతినిధి :మండలం లోని ఒప్పిచర్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు షేక్ జాకీర్ హుస్సేన్





కుమారుడు జాన్ బాబు వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ఐసి బ్రాంచ్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



గోకవరం ప్రజా పాలన మార్చి 9: గోకవరం ఎల్ఐసి బ్రాంచ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు బ్రాంచ్ మేనేజర్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్,అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ స్త్రీలు లేనిదే ఈ సృష్టి లేదని,స్త్రీలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని,ఎల్ఐసి ఏజెంట్లుగా ఈ నెలలో మంచి వ్యాపారం చేసి మన బ్రాంచ్ కి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాజమండ్రి డివిజన్ పరిధిలో అంతర్జాతీయ మహిళా ఉత్సవం సందర్భంగా కాంపిటీషన్లో విజేతులైన మహిళా మణులకు స్టార్ మహిళ అవార్డుతో ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా బ్రాంచ్ పరిధిలో వివిధ పోటీలో విజేతులైన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ విద్యాసాగర్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ఎలిపే శ్రీనివాస్,ఏవో స్వరాజ్యలక్ష్మి క్లైమ్స్ డిపార్ట్మెంట్ నుండి మృదుల,ఈ లక్ష్మి, తదితర ఆఫీసు సిబ్బంది,ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ సెక్రెటరీ నాగారపు నాగరాజు,గోపీనాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో ఈనెల 14 నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి: బొర్రా అప్పారావు



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొర్రా అప్పారావు ఓ ప్రకటన లో భాగంగా మాట్లాడుతూ ఈనెల 14న మచిలీపట్నంలో నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభను సత్తెనపల్లి నియోజకవర్గంలోని సత్తెనపల్లి, ముప్పాళ్ల, రాజుపాలెం, నకిరేకల్లు, మండలాల పరిధిలోని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు కూడా విజయవంతం చేయాలన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఒకే ఒక పార్టీ జనసేన పార్టీ అని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు కులాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజా సమస్యలను పక్కకు నెట్టి అభివృద్ధి గాలికి వదిలేసి అధికారం ఉంది అనే ఒక అహంకారంతో మాట్లాడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాల చేత ఎన్నుకోబడినప్పుడు ప్రజా సమస్యలను పట్టించుకోవాలని కానీ నేడు అది రాష్ట్రంలో కనబడటం లేదన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో అసలు అభివృద్ధి అనేది భూతద్దంలో పెట్టి చూసినా కూడా కనిపించడం లేదన్నారు. కొండమోడు గుంటూరు ప్రధాన రహదారి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ అదిగో అవుతుంది ఇదిగో అవుతుంది అని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసింది శూన్యం అన్నారు. రాబోయే రోజుల్లో సత్తెనపల్లి నడిబొడ్డున జనసేన పార్టీ జెండాను ఎగర ఎగరవేస్తున్నమన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించండి.. ప్రాణాలు కాపాడుకోండి



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి 8: బాపట్ల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ కే సుధాకర్ ప్రత్యేకంగా మాట్లాడారు. బాపట్ల జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు, అదేవిధంగా ప్రజలు జాగ్రత్తలు భద్రతా ప్రమాణాలు పాటించేందుకు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు మీడియా ద్వారా పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి శనివారం నో యాక్సిడెంట్ డే పాటించాలి. వాహన చోదకులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్ సంబంధితపత్రాలన్నీ వాహనంలోనే ఉంచుకోవాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ లో వాహన చోదకుడు దొరికితే టెస్ట్ పర్సంటేజ్ ను బట్టి కోర్టు ద్వారా శిక్ష లేక ఫైన్ విధించబడుతుంది. త్రిబుల్ రైడింగ్ 235/- ఫైన్ విధించబడుతుంది, హెల్మెట్ లేకుండా ఉంటే 135/- విధించబడుతుంది. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు కౌన్సిలింగ్ మరియు 535/- ఫైన్ విధించబడుతుంది. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేస్తే 1035/- ఫైన్ విధించబడుతుంది. బాపట్ల పట్టణంలో రద్దీ ప్రదేశాలలో వాహనాలు రాంగ్ పార్కింగ్ చేసి ట్రాఫిక్కు అంతరాయం కలిగించకూడదు. బాపట్ల పట్టణ ప్రాంత ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి సురక్షితంగా మీ గమ్య స్థానాలకు చేరాలని తమ లక్ష్యమని చేయడం జరిగింది.

# ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ డిమాండ్స్, ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల హామీలలో ప్రకటించిన విధంగా "సమాన పనికి సమన వేతనం" అమలు చెయ్యాలని, G.O.No. 7 రద్దు చేస్తూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒక ఆఫీస్ సబర్డినెట్ కు ఉన్న కనీస వేతనం నెలకు రూ. 26,000/- డేటా ఎంట్రీ ఆపరేటర్ జూనియర్ అసిస్టెంట్ కు రూ. 28,000/- మరియు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ కు రూ. 35,000/- జీత భత్యాలు ఇవ్వాలి. పనిచేస్తున్న అన్ని శాఖల ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని మరియు హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని. ప్రభుత్వ ఉద్యోగులు వలే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా సాధారణ మరియు మెడికల్ సెలవులు అమలు చేయాలని ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు మంజూరు చేసిన 5 రోజుల అదనపు సెలవులు అవుట్సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు కూడా అమలు చేయాలని., ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ ఐడి కార్డు మంజూరు చేయాలని. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంవత్సరానికి ఒకసారి ఇంక్రిమెంట్ కనీసం వెయ్యి రూపాయలు (1000) ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అమలు చేయాలని (ఉదా: అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, చేయూత, తెల్ల రేషన్ కార్డు, ఇంటి పట్ట మొదలగునవి) ఇంకా వివిధ శాఖలలో ప్రైవేటు ఏజెన్సీల కింద పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కలపాలి ప్రభుత్వ ఉద్యోగుల వలే హెల్త్ కార్డ్స్ సౌకర్యం కల్పించాలి. వేతనం తో కూడిన మెటర్నటీ సెలవులు 6 నెలలు మరియు పేటర్నిటీ సెలవులు మంజూరు చేయాలనిలి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోరిక మేరకు ఖాళీలు ఉంటే బదిలీలులి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఈఎస్ఐ, ఈ పీఎఫ్ వర్తింప జేయాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సినియారిటీని మేరకు అర్హతను బట్టి పదోన్నతులు కల్పించాలి.లి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి మరణిస్తే అదే కుటుంబానికి చెందిన అర్హత గల వ్యక్తికి కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగ అవకాశం కల్పించాలనిలిప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వైటేజి కల్పించాలని GOMS నెంబర్ 25, తేదీ: 18-02-2019 పూర్తిస్థాయి లో అమలు చేయాలని. మట్టి ఖర్చుల జీవో 119 నీ అన్ని ప్రభుత్వ శాఖలలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని.లిఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ విరమణ భ్రుతి కనీసం 15 లక్షలు ఇవ్వాలని. ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులకు రాష్ట్రస్థాయిలో గ్రివెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని కోరుతో , ఇటీవల పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన ఆసరా కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర అటెండర్స్ వాచ్మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ పేరయ్య, వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా ముఖ్యమంత్రి కి అందజేశారు.

## స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై ఆర్ డి ఓతో సమావేశం



శ్రీకాళహస్తి. ప్రజాపాలన ప్రతినిధి: ఈ నెల 13 వ తేదీన జరుగు పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ గురించి ఆర్. డి. ఓ. గారి ఆధ్వర్యంలో స్కిట్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న రాజకీయ పార్టీ నేతల సమావేశంలో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గ బిజెపి నేతలు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలలో పాటించవలసిన నియమాలను, పోలింగ్ ఏజెంట్ల విధులను గురించి ఆర్ డి ఓ తెలిపారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ పోలింగ్ సరళిని ప్రశాంతంగా జరుగే విధంగా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్. డి. ఓ. గారిని భారతీయ జనతా పార్టీ నేతలు కొరడమైనది. అందుకు ఆర్. డి. ఓ. సానుకూలంగా స్పందించారు. మేము అధికారులకు అన్ని విధాల సహకరిస్తామని, పోలింగ్ కేంద్రాల వద్ద సీ సి కెమెరాల నిఘా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలకా రంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి గోపాల్, రేణిగుంట మండల ఇంఛార్జి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, అధ్యక్షులు ధర్మారెడ్డి బొబ్బిలిరెడ్డి, ఓబీసీమోర్చా పట్టణ అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, కొంగర మునస్వామి రెడ్డి, ఓబీసీమోర్చా ప్రధాన కార్యదర్శి ఆర్కాడు వంశీ, గునకల వెంకటసుబ్బయ్య, ఓబీసీమోర్చా జిల్లా కార్యదర్శి మెండు బాలగురయ్య, యువమోర్చా అధ్యక్షులు ఆవుల రాజశేఖర్ రెడ్డి, దళితమోర్చా అధ్యక్షులు మద్దాల రమేష్, కొంగర భరత్ రెడ్డి మొదలైనవారు పాల్గొన్నారు.

## ఆర్యాపురంలో ఘనంగా "అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఏజెన్సీ టైగర్ కీ.శే. ముత్యాల ముత్యాలరాయుడు**



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:మిత్రమండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు బుధవారం ఉదయం రాజమహేంద్రవరం ఆర్యాపురంలోని కాస్మోపాలిటన్ క్లబ్ సమీపంలో ఘనంగా నిర్వహించినట్లు మిత్రమండలి ప్రధాన ప్రజా సంబంధాల అధికారి కొమ్ము సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర వెంకట భాస్కర రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహిళా లోకానికి వన్నెతెచిన" భారతరత్న" మదర్ థెరిసా, ఫ్లోరెన్స్ నైటింగేల్, ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రిబాయి పూలే, రాణి రుద్రమదేవి, డొక్కా సీతమ్మ, కందుకూరి రాజ్యలక్ష్మి, మేడా లక్ష్మీ నాంచారమ్మ, వడ్డి పద్మామణి, దామలంక అచ్చాపయ్య, సుంకర సత్యవతి, అన్నందేవుల పాపయ్యమ్మా, దువ్వూరి సత్య సూర్య వరలక్ష్మి, సుంకర నాగమణి(ఓనిల్),అన్నే ఫ్రాంక్ ల మధుర స్మృతులను సబికులు నెమరువేసుకున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త కోటిపల్లి కేశవరావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సామాజికవేత్త,సమైక్యంధ్ర ఉద్యమనేత దేశిరెడ్డి బలరామనాయుడు విశిష్ట అతిథిగా విచ్చేసినట్లు కొమ్ము తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షులు చెన్నా వెంకటరమణ, న్యాయవాదులు గునుపూడి ఆదిలక్ష్మి, అల్లం శకుంతల,బోనగిరి సుధాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. తొలుత మదర్ థెరిసా చిత్రపటానికి సబికులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును మహిళా న్యాయవాది గునుపూడి ఆదిలక్ష్మి కట్ చేసినట్లు కొమ్ము తెలియజేశారు. ఏలూరు మాజీ శాసనసభ్యులు కీ.శే. డా. చెన్నకేశవుల రంగారావు మేనల్లుడు అన్నందేవుల సత్యనారాయణ మూర్తి(నాని) తొలుత స్వాగతం పలికి చివరిగా వందనసమర్పణ చేసినట్లు కొమ్ము తెలియజేసారు.

## నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు



పల్నాడు జిల్లా నరసరావుపేట మార్చి 9 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం తెలుగు మహిళలు డాక్టర్ అమూల్యని సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళలు మాట్లాడుతూ...అతి చిన్న వయసులోనే డాక్టర్ అమూల్య డి.ఎం. న్యూరాలజీ పూర్తి చేసి,గోల్డ్ మెడల్ సాధించడాన్ని వారు అభినందించారు. ఎంతో మంది నిరుపేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తూ గుర్తింపు పొందిన డాక్టర్ అమూల్యని సన్మానించుకోవడం సంతోషంగా ఉందని తెలుగు మహిళలు,కనుమూరి లక్ష్మి ,పల్నాడు జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ శ్రీ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అమూల్య మాట్లాడుతూ....మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి వారిని మరింత ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని అభిప్రాయపడ్డారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ సాధికారతను ప్రోత్సహించి మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పెద్ద పీట వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళామణులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మ తల్లీ -మద్దిరావమ్మ తల్లీ - పోతురాజుల విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితో క జగన్ మోహన్ రావు



కంచికచర్ల మార్చ్ 9 ప్రజా పాలన ప్రతినిధి పట్టణంలో శ్రీ అంకమ్మ తల్లీ – మద్దిరావమ్మ తల్లి – పోతురాజుల విగ్రహాల పునః ప్రతిష్ట కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, ఆలయ పండితులు ఘన స్వాగతం పలికి అ మ్మ వారి శేష వస్త్రంతో సత్కరించి, వేదాశ్వీరచనాలు అందజేశారుఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు, స్థానిక పార్టీ నాయకులు కాలువ వాసుదేవరావు, వేల్పుల శ్రీనివాసరావు, పలువురు వార్డు సభ్య లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టి న సిఐ సతీష్



నందిగామ మార్చి 9 ప్రజాపాలన ప్రతినిధిఐతవరం అంబారుపేట గ్రామాల మధ్య ఉన్న జాతీయ రహదా రి క్రాస్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు సేఫ్టీ స్ప్రింగ్ పోస్ట్ ఫ్లెక్సిబుల్ లు సిఐ సతీష్ ప్రత్యేకంగా తెప్పించి క్రాస్ రోడ్ వద్ద రోడ్డుపై ఏర్పాటు చేసి రో డ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టా రురోడ్ సేఫ్టీ స్ప్రింగ్ పోస్ట్ ఫ్లెక్సిబుల్ లు రోడ్డుపై ఏర్పా టు చేయటం వల్ల వాహనదారులు స్పీడ్ తగ్గించుకునే పరిస్థితి దానివల్ల ప్రమాదాలు పూర్తిగా నివారించవ చ్చని కమిషనర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేశామని సిఐ సతీష తెలిపారుఐతవరం అంబారుపేట గ్రామా ల మధ్య క్రాస్ రోడ్ దాటేటప్పుడు ఎన్నో ప్రమాదాలు జరిగాయని ఇప్పుడు ప్రమాదాలు జరగకుండా క్రాస్ రోడ్ వద్ద ప్రత్యేక చర్యలు తీసుకున్న సీఐ సతీష్ కు కృతజ్ఞతలు తెలిపిన రెండు గ్రామాల సర్పంచులు గ్రా మ ప్రజలు.

## ప్రతి పేదవాడికి వైద్యం అందించటమే మా ప్రభుత్వ లక్ష్యం:మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి





కారంపూడి...మార్చ్09...ప్రజాపాలన... ప్రతినిధి :మండలంలో నీ చినకొదమగుండ గ్రామంలో వైఎస్ఆర్ హెల్త్ సెంటర్ ను మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 17.80 లక్షలతో వైఎస్ఆర్ హెల్త్ సెంటర్ ను నిర్మించడం జరిగిందని అన్నారు గ్రామ గ్రామాన ప్రతి పేదవానికి వైద్య సదుపాయాలు ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం ఖర్చులు భరించలేక పేదప్రజలు మగ్గిపోతున్నారని అలా కాకుండా జగనన్న ప్రభుత్వం ప్రతి పేదవానికి ఉచితంగా వైద్యం అందించాలని లక్ష్యంతో ప్రతి గ్రామంలో హెల్త్ సెంటర్ నిర్మించి దాని ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు అనంతరం గ్రామంలోని కళ్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారద శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి షేక్ షఫీ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు షేక్ అక్బర్, గ్రామ సర్పంచ్ చినవీరారెడ్డి, బొమ్మినఆల్లయ్య, కొమ్ము చంద్రశేఖర్, చిలుకూరు చంద్రశేఖర్ రెడ్డి, దారెడ్డి ప్రభాకర్ రెడ్డి , కునిరెడ్డి సైదా రెడ్డి , మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి, ఈఓపిఆర్డి సత్య ప్రకాష్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి శంకు స్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల మార్చ్ 9 ప్రజా పాలన ప్రతినిధి మండలం పెండ్యాల గ్రామంలోని బీసీ కాలనీలో మండల పరిష త్ నిధులు రూ. 8.55 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శా సనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు గురువారం శంకుస్థాపన నిర్వహించారు అనంత రం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవా లయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గారు పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు, ఆలయ అభివృద్ధికి దేవాదాయ నిధుల మంజూరుకు కృషి చేస్తారని తెలిపారుఈ కార్యక్రమంలో ఎంపీపీ మ లక్ బషీర్, ఎంపీటీసీ బడే హజరత్, నాయకులు వే ల్పుల రమేష్, నస్రత్ పాషా, బడే మియా తదితరులు పాల్గొన్నారు.

# సిస్టర్ సెంటిమెంట్ తో మహేష్ సినిమా!



సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇటీవలే వెకేషన్ పూర్తిచేసుకుని తిరిగొచ్చిన మహేష్ మళ్లీ చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ప్రస్తుతం కోకాపేట్ లో షూట్ జరుగుతోంది. మహేష్ సహా కీలక నటులపై సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. అయితే ఈ సినిమా కథాశం ఏంటన్నది క్లారిటీ లేదు. అతడు ఖలేజా తర్వాత త్రివిక్రమ్ ఎలాంటి కథలో సూపర్ స్టార్ ని చూపించబోతున్నారు? అన్న ఎగ్జైట్ మెంట్ అభిమానుల్లో రెట్టింపు అవుతుంది. ఇప్పటికే గురూజీ మార్క్ పక్కా ఫ్యామిలీ ఎంటర్ టైనర్ కి...యాక్షన్ అంశాలు జోడించి తనదైన శైలిలో తీర్చిదిద్దుతు న్నట్లు ప్రచారం సాగుతోంది. మహేష్ ని ఫ్యామిలీ స్టార్ గానూ ఆడియన్స్ కి దగ్గర చేయడం కోసం ఈ తరహా కథాశం ఎంచుకున్నట్లు వినిపిస్తుంది. అయితే తాజాగా సినిమాకి సంబంధించి ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి వైరల్ అవుతోంది. ఈసారి త్రివిక్రమ్ ఫ్యామిలీ సెంటిమెంట్ కి బధులుగా సిస్టర్ సెంటిమెంట్ ని మూల కథగా తీసుకున్నట్లు కొత్త ప్రచారం తెరపైకి వస్తుంది. హైఫై ఫ్యామిలీ సిస్టర్ సెంటిమెంట్ ని కాస్త అడ్వాన్స్ లెవల్లో చూపించబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ కథకి మహేష్ నటించిన బాల చంద్రుడు స్ఫూర్తి అని వినిపిస్తుంది. త్రివిక్రమ్ కథ విషయంలో పెద్దగా రిస్క్ లు తీసుకునే రచయిత కాదు. మానవ జీవితంలో చోటు చేసుకునే చుట్టూ ఉన్న సమస్యల్నే కథా వస్తువుగా అల్లుకుంటారు. అయితే ఈసారి ఫ్యామిలీ ఎమోషన్ కాకుండా అన్నా-చెల్లి బాండింగ్ విషయంలో కలం కాస్త లోతుగా కదిలినట్లు తెలుస్తుంది. మరి ఇందులో వాస్తవం తెలియాల్సి ఉంది. ఇప్పటికే మహేష్ సిస్టర్ సెంటిమెంట్ నేపథ్యంలో అర్జున్ సినిమా చేసిన సంగతి తెలిసిందే. మహేష్ తండ్రి-మేనత్త పాత్రల మధ్య వచ్చే కొన్ని సన్నివేశాలు హృదయాన్ని హత్తుకుంటాయి. అందులో ఎమోషన్ బాగా పండింది. గుణ శేఖర్ దర్శకత్వం వహించిన సినిమా అప్పట్లో యావరేజ్ గా ఆడింది. మరి గురూజీ మహేష్ పాత్రని సిస్టర్ సెంటిమెంట్ కి ఎలా ముడిపెడుతున్నారు? అన్నది తెలియాలి.

## శంకర్, చరణ్ ప్రాజెక్ట్ రిలీజ్ పై దిల్ రాజు క్లారిటీ.!



మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మరియు మావెరిక్ దర్శకుడు శంకర్ ల కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సెన్సేషనల్ ప్రాజెక్ట్ కోసం తెలిసిందే. ఇద్దరి స్టార్స్ కెరీర్ లో కూడా 15వ సినిమాగా ఇది తెరకెక్కుతూ ఉండగా భారీ బడ్జెట్ తో నిర్మాత దిల్ రాజు తమ బ్యానర్ లో 50 వ సినిమాగా ప్లాన్ చేస్తున్నారు. అయితే అనౌన్స్ చేసిన నాటి నుంచి ఈ సినిమాపై భారీ హైప్ సెట్ అవ్వగా సినిమాని అత్యంత గ్రాండ్ గా కూడా లాంచ్ చేశారు. మరి అవైటెడ్ పాన్ ఇండియా సినిమాల్లో కూడా ఇది ఒకటిగా నిలవగా ఈ సినిమా రిలీజ్ పై అయితే దిల్ రాజు లేటెస్ట్ గా క్లారిటీ ఇవ్వడం వైరల్ గా మారింది. సినిమా దాదాపు డిసెంబర్ నాటికి రిలీజ్ అయ్యిపోతుంది అని దీనితో సంక్రాంతి రిలీజ్ ప్లాన్ లో ఉన్నామని కానీ మెయిన్ గా అయితే ఈ సినిమా రిలీజ్ ఎప్పుడు అనేది దర్శకుడు శంకర్ చేతిలోనే ఉందని శంకర్ ఎప్పటికి ఫిక్స్ చేస్తే అప్పుడే రిలీజ్ ఉంటుంది అని తెలిపారు. దీనితో అయితే ఫైనల్ డెసిషన్ మాత్రం శంకర్ దే అంటూ దిల్ రాజు తేల్చేసారు. మరి రిలీజ్ విషయంలో ఏమవుతుందో చూడాలి.

# బలగం సార్ సినిమాలకు ఈ వారం కూడా పండగే!





ప్రతివారం లాగానే ఈవారం కూడా తెలుగు బాక్స్ ఆఫీస్ ముందుకు పలు సినిమాలు వస్తున్నాయి. కానీ ఆసక్తికరమైన సినిమా ఒక్కటి కూడా లేదనే చెప్పాలి. చిన్న సినిమాలు ఇప్పటివరకు ఊరు పేరు తెలియని సినిమాలు కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తున్నాయి. అయినా సరే పెద్దగా థియేటర్లను కూడా మార్చిన పరిస్థితి కనిపించడం లేదు. ఎందుకంటే గత వారం అంతకు ముందు విడుదలైన సినిమాలు ఇప్పటికీ బాక్స్ ఆఫీస్ వద్ద మంచి రన్ చూపిస్తున్నాయి. ముఖ్యంగా కమెడియన్ వేణు దర్శకత్వంలో రూపొందిన బలగం సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఈ సినిమాలో ప్రియదర్శి కావ్య కళ్యాణ్రామ్ జంటగా నటించగా వేణు రోహిణి రచ్చ రవి వంటి వారు ఇతర కీలక పాత్రలలో నటించారు. ఇక ఈ సినిమా ఆద్యంతం తెలంగాణ నేపథ్యంలో తెలంగాణ సంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లుగా ఈ సినిమాలో చూపించారు. ఇక ఈ సినిమా వసూళ్లు మొదటి రోజు కంటే తర్వాత ఎక్కువ నమోదు అవుతున్నాయి. ఇక చెప్పుకోదగ్గ సినిమాలో లేకపోవడంతో ఈ వారం కూడా బలగం సినిమాకి కలిసి వచ్చినట్లయింది. ఈ వారం కూడా గట్టి వసూళ్లు లభించే అవకాశాలు ఉన్నాయి. మరోపక్క ధనుష్ హీరోగా తెరకెక్కిన సార్ సినిమాకి కూడా మంచి వసూళ్లు లభిస్తున్నాయి. సినిమా విడుదలై చాలా కాలమే అవుతున్న గట్టిగా పోటీ ఇచ్చే సినిమాలు పెద్దగా లేకపోవడంతో ఈ సినిమాకి కూడా బాగానే వర్కౌట్ అవుతుంది. సితార ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద నాగ వంశీ నిర్మించిన ఈ సినిమాని వెంకీ అట్లూరి తెలుగు తమిళ భాషల్లో తెరకెక్కించారు. ఈ సినిమాని ప్రేక్షకులు అందరూ విపరీతంగా ఆదరిస్తున్నారు. సినిమాతో పాటు సార్ సినిమాకి ఈ వారం కూడా కలిసి వచ్చినట్లే కనిపిస్తోంది. దీంతో వసూళ్లు కూడా పెద్ద ఎత్తున ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నట్లుగా ట్రేడ్ వర్గాల వారు అంచనా వేస్తున్నారు.

# జాన్ విక్ చాప్టర్ 4 పై కీను రీవ్స్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్




ఎట్టకేలకు నిరీక్షణ ముగిసింది. 24 మార్చి 2023 న విడుదల కానున్న మెగా బ్లాక్‌బస్టర్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బిగ్ టిక్కెట్ ఫ్రాంచైజీగా ఉన్న లయన్స్‌గేట్, జాన్ విక్ నటించిన గ్లోబల్ ఐకాన్ కీను రీవ్స్ కొత్త అధ్యాయంతో తిరిగి వచ్చారు. మొదటి మూడు చిత్రాల విజయం తర్వాత, జాన్ విక్ అలియాస్ బూగీమాన్ జాన్ విక్ చాప్టర్ 4తో తన శత్రువులపై అల్లకల్లోలపు విధ్వంసపు దాడిని సృష్టించేందుకు సిద్ధంగా ఉన్న కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాడు. కొత్త అధ్యాయానికి సంబంధించి కీను రీవ్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మేము మునుపటి జాన్ విక్ చిత్రాల ప్రపంచ నిర్మాణాన్ని చాలా సరదాగా, ఊహించని పరిణామాలతో మరియు పాత్రలతో విస్తరించాము. మేము జాన్ విక్ యాక్షన్ కొత్త స్థాయిలకు తీసుకు వెళ్లేందుకు నూతన ఆయుధాలను, మజిల్ కార్లతో తిరిగి వచ్చాము. ఈ కథలో, విన్‌స్టన్ ప్రతీకారం తీర్చుకోవడంలో, అసాధ్యమైన పరిస్థితి నుంచి తప్పించుకోవడంలో మాస్టర్ అయిన విక్‌కు ఉన్న ఏకైక మార్గాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాడు" అని వివరించారు. కథాంశం గురించి ఈ నటుడు మరింత వివరిస్తూ, "జాన్‌కు చాలా మంది స్నేహితులు లేనప్పటికీ, కానీ అతనికి సోదరభావం, స్నేహం మరియు త్యాగ స్వభావాన్ని కలిగి ఉన్నాడు. జాన్, కెయిన్ మరియు షిమాజు ఒక త్రిభుజాన్ని ఏర్పరుస్తారు. హంతకుడైన కెయిన్, ఆట నుంచి బయట పడినప్పటికీ తన కుమార్తెను రక్షించుకునేందుకు తప్పనిసరి పరిస్థితులలో తిరిగి వస్తాడు. అలాగే షిమాజుకు ఒక కుమార్తె కూడా ఉంటుంది. జాన్ పట్ల విధేయతకు షిమాజు మూల్యం చెల్లించవలసి ఉంటుంది" అని అన్నారు. లయన్స్‌గేట్ మరియు పీవీఆర్ పిక్చర్స్ భారతదేశంలో జాన్ విక్ చాప్టర్ 4ని 24 మార్చి 2023 న థియేటర్‌లలో విడుదల చేస్తాయి. ఇది 2019 లో విడుదల అయిన జాన్ విక్ చాప్టర్ 3 పారాబెల్లమ్‌కి సీక్వెల్, మరియు కీను రీవ్స్ సిరీస్‌లో పెద్ద చిత్రం కానుంది.

# జెట్ స్పీడ్ తో టాలీవుడ్ లో బాలీవుడ్ భామలు!



వరల్డ్ వైడ్ ఇప్పుడు టాలీవుడ్ ఏ రేంజ్ లో ఫేమస్ అవుతుందో చూస్తునే ఉన్నాం. భారీ బడ్జెట్ చిత్రాలతో ఇండియానే షేక్ చేస్తున్న పరిశ్రమగా పేరుగాంచింది. అందుకే అన్ని భాషల నటులు ఇప్పుడు టాలీవుడ్ వైపు చూస్తున్నారు. తాజాగా బాలీవుడ్ భామలు ఒకరి వెంట మరొకరు క్యూ కడుతున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికే ఆర్ ఆర్ ఆర్ సినిమాతో అలియాభట్ లాంచ్ అయిన సంగతి తెలిసిందే. సీత పాత్రలో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. ఇక ప్రాజెక్ట్ -కె సినిమాతో స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణే లాంచ్ అవుతుంది. ఈసినిమా కోసం ఏకంగా 20 కోట్లు పారితోషికం చెల్లించినట్లు సమాచారం. బాలీవుడ్ స్టార్ హీరోయిన్లలలో ఎంతో మందిని పరిశీలించి దీపిక అయితేనే డార్లింగ్ సరసన మ్యాచ్ అవుతుందని ఏరికోరి మరి ఎంపిక చేసారు. ఇక యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాతో అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్ ఎంట్రీ కూడా కన్ఫమ్ అయింది. ఈ సినిమా కోసం జాన్వీకి ఏకంగా 10 కోట్లు చెల్లిస్తున్నట్లు సమాచారం. జాన్వీ ఎంట్రీ కోసం కొరటాల అండ్ టీమ్ గట్టి ప్రయత్నాలు చేసి సక్సెస్ అయ్యారు. వాస్తవానికి ఈ ఛాన్స్ అలియాభట్ కి రావాలి. అలియా డేట్లు సర్దుబాటు చేయడం కుదరక వదులుకోవాల్సి వచ్చింది. ఇక కియారా అద్వాణీ ఇప్పటికే తెలుగులో కొన్ని సినిమాలు చేసింది. ప్రస్తుతం ఉత్తరాదిన ఆమె క్రేజ్ చూసి శంకర్ ఆర్సీ 15 లో చరణ్ కి జోడీగా ఎంపిక చేసారు. కియారా కూడా ఈ సినిమాకి భారీగానే ఛార్జ్ చేస్తుంది. ఇక గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా ఇప్పటికే తుఫాన్ సినిమాతో లాంచ్ అయింది. ఆ సినిమా కి అప్పట్లో 10 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చారు. ఇలా బాలీవుడ్ ఫస్ట్ క్లాస్ హీరోయిన్లంతా ఒకరి తర్వాత ఒకరు టాలీవుడ్ లో లాంచ్ అవుతున్నారు. అందుకు భారీగానే పారితోషికం తీసుకుంటున్నారు. ఇంకా పిలిచి ఛాన్స్ ఇవ్వాలేగానీ రంగంలోకి దిగిపోవడానికి చాలా మంది భామలు క్యూలో ఉన్నారు. పాన్ ఇండియా చిత్రాలకైతే వాళ్లకున్న క్రేజ్ ని చూసి ఛాన్స్ ఇస్తున్నారు. మరికొంత మంది మేకర్స్ వాళ్లలో ప్రతిభని గుర్తించి అవకాశాలు కల్పిస్తున్నారు.

# వరుణ్ సందేశ్ "చిత్రం చూడర" ఫస్ట్ లుక్ విడుదల




వరుణ్ సందేశ్ కథానాయకుడిగా ధనరాజ్, కాశీ విశ్వనాథ్ ప్రధాన పాత్రలలో ఆర్ఎన్ హర్షవర్ధన్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ ని విడుదల చేశారు. బిఎం సినిమాస్ బ్యానర్ పై శేషు మారంరెడ్డి, బోయపాటి బాగ్యలక్ష్మి నిర్మిస్తున్న ఈ సినిమాకి చిత్రం చూడర అనే ఆసక్తికరమైన టైటిల్ ఖరారు చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో వరుణ్ సందేశ్, ధనరాజ్, కాశీ విశ్వనాథ్ ఏదో తప్పు చేసి పట్టుబడిన నిందితులుగా పోలీస్ స్టేషన్ లో కూర్చోవడం క్యూరియాసిటీని పెంచుతోంది. ఈ చిత్రంలో నేనింతే ఫేం అదితి గౌతమ్ ఐటెం సాంగ్ స్పెషల్ అప్పియరెన్స్ లో అలరించనున్నారు. వరుణ్ సందేశ్, శీతల్ భట్, రవిబాబు అల్లరి, తనికెళ్ల భరణి, రాజా రవీంద్ర, ధనరాజ్, కాశీ విశ్వనాథ్, శివాజీ రాజా, మీనా కుమారి, అన్నపూర్ణమ్మ, అదితి గౌతమ్ (స్పెషల్ అప్పిరియన్స్) రచ్చరవి, కేఏ పాల్ రాము, పింగ్‌పాంగ్ సూర్య, రైజింగ్ రాజు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం ఆర్ఎన్ హర్షవర్ధన్, బ్యానర్ బిఎం సినిమాస్, నిర్మాతలు శేషు మారంరెడ్డి, బోయపాటి బాగ్యలక్ష్మి, సహ నిర్మాత ధన తుమ్మల, సంగీతం రధన్, ఎడిటర్ మార్తాండ్ కె వెంకటేష్, డీవోపీ జవహర్ రెడ్డి, ఆర్ట్ డైరెక్టర్ రవి కుమార్ గుర్రం, కాస్ట్యూమ్స్ ఆయేషా మరియం, స్టంట్స్ రియల్ సతీష్, కొరియోగ్రఫీ రఘు మాస్టర్, మాస్టర్, చిట్టి మాస్టర్, లిరిక్స్ రామజోగయ్య శాస్త్రి, కిట్టు విస్సాప్రగడ, రాంబాబు గోసాల, పీఆర్వో వంశీ – శేఖర్ లుగా వ్యవహరిస్తున్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com